


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499


**రూ.2,200 కోట్ల నష్టం..**
**భారత్, పాక్ మ్యాచ్ రద్దు భారం**





సంపుటి : 14 | సంచిక : 36 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 04-02-2026 | పేజీలు :12 | వెల :03/-


# తిరుమల పవిత్రతను కాపాడి తీరుతాం ఎన్డీయే నేతలతో సీఎం చంద్రబాబు

●రాజకీయ కోణం లేదు-భక్తుల మనోభావాలే ముఖ్యం

● ప్రభుత్వానికి జనసేన పూర్తి మద్దతు

పల్లె వెలుగు
అమరావతి, ఫిబ్రవరి 3:



తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు.. మంత్రివర్గ సమావేశానికి ముందు చీణా నేతలతో భేటీ అయ్యారు. సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. తిరుమల పవిత్రతను కాపాడి తీరుతాం.. ఎన్డీయే నేతలతో సీఎం చంద్రబాబు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం కల్తీ వివాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. కేబినెట్ సమావేశానికి ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నివాసంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలతో కీలక భేటీ నిర్వహించారు. లేదని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, 'తిరుమల కల్తీ లడ్డూ విషయంలో ప్రభుత్వం ఎటువంటి రాజకీయ కోణం చూడటం లేదు. ఇది కేవలం రాజకీయ విమర్శలకు పరిమితం కావాల్సిన అంశం కాదు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు, శ్రీవారి పవిత్రతకు సంబంధించిన అంశం. ఆ పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది' అని సహచర నేతలకు వివరించారు. ఈ కుట్ర వెనుక ఉన్న కమిటీని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి జనసేన పూర్తి మద్దతు. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేయటాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకునే కఠిన చర్యలకు తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని ఆయన చంద్రబాబుకు స్పష్టం చేశారు. పవిత్రమైన ఆలయ ప్రాభవాన్ని దెబ్బతీసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## డీఆర్‌డీఓ మరో అద్భుతం! ఎస్ఎఫ్‌డీఆర్ సాంకేతికత ఏంటంటే

●ఏమిటీ ఎస్ఎఫ్‌డీఆర్ సాంకేతికత



పల్లె వెలుగు

భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ మంగళవారం నిర్వహించిన సాలిడ్ ఫ్యూయెల్ డక్టెడ్ రామ్‌జెట్ (ఎస్ఎఫ్‌డీఆర్) పరీక్ష విజయవంతమైంది. భారత రక్షణ రంగ పరిశోధనలో ఇదో కీలక మైలురాయి అని నిపుణులు చెబుతున్నారు. ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో నిర్వహించిన ఈ పరీక్షలో ఎస్ఎఫ్‌డీఆర్ సాంకేతికత పనిచేసిందని డీఆర్‌డీఓ ఓ ప్రకటనలో తెలిపింది. గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే దీర్ఘశ్రేణి మిసైల్స్‌ను రూపొందించేందుకు ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కీలకమని పేర్కొంది. ప్రయోగం విజయవంతం కావడంతో ఎస్ఎఫ్‌డీఆర్ సాంకేతికత కలిగిన అతికొద్ది దేశాల సరసన భారత్ కూడా చేరింది.సంప్రదాయక మిసైల్స్‌లో ఇంధనంతో పాటు దాన్ని మండించేందుకు అవసరమైన ఆక్సిడైజర్‌నూ నింపుతారు. దీంతో, వాటి బరువు పెరిగి రేంజ్ తగ్గుతుంది. అయితే, ఎస్ఎఫ్‌డీఆర్ సాంకేతికతతో గాల్లోని ఆక్సిజన్‌ను ఉపయోగించి ఇంధనాన్ని మండించొచ్చు. ఫలితంగా, ఆక్సిడైజర్ అవసరం చాలా వరకూ తగ్గిపోతుంది. మిసైల్‌లో మరింత ఇంధనాన్ని నింపే అవకాశం చిక్కుతుంది. దీంతో మిసైల్ మరింత ఎక్కువ దూరం ప్రయాణించి లక్ష్యాలను ఛేదిస్తుంది.

## ఫైనల్ బెర్త్ ఎవరిదో



పల్లె వెలుగు

నేడు ఢిల్లీ, గుజరాత్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ రాత్రి 7.30గం॥ల నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ వడోదర: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) లో ఏకైక ఎలిమినేటర్ మ్యాచ్ మంగళవారం జరగనుంది. ఢిల్లీ, గుజరాత్ జట్ల మధ్య జరిగే ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్ శు క్రవారం జరిగిన నిర్ణయాత్మక మ్యాచ్‌లో గుజరాత్ చేతిలో ఓడి ఎవిమినేటర్‌కు అర్హత సాధించలేకపోయింది. మరోవైపు చివరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు 5వికెట్ల తేడాతో యుపి వారియర్స్‌పై గెలిచి 3వ స్థానానికి ఎగబాకింది.ఎలిమినేటర్‌లో 2వ స్థానంలో ఉన్న గుజరాత్‌తో ఆ జట్టు తలపడనుంది. లీగ్ దశలోనే ముంబయి, యుపి జట్లు నిష్క్రమించాయి. జనవరి 9నుంచి ప్రారంభమైన సీజన్-4 డబ్ల్యుపిఎల్ టోర్నీలో బెంగళూరు జట్టు 6మ్యాచుల్లో గెలిచి నేరుగా ఫైనల్‌కు చేరగా.. గుజరాత్ జట్టు 5మ్యాచుల్లో, ఢిల్లీ జట్టు 4మ్యాచుల్లో గెలిచి ఎమిలినేటరు చేరాయి.



## మున్సిపల్ ఎన్నికలు.. మంత్రులకు సీఎం దిశానిర్దేశం


పల్లె వెలుగు
హైదరాబాద్, ఫిబ్రవరి 03:

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ ఎన్నికల్లో విజయంపై నివేదికలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగానే ఉన్నాయని వారికి తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటినట్లే మున్సిపల్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని తన కేబినెట్ సహచర మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార వ్యూహాలపై మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లో తన కేబినెట్ మంత్రులతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడంపై వారితో సమీక్షించారు. ఈ ఎన్నికల్లో విజయంపై నివేదికలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగానే ఉన్నాయని వారికి సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారికి సర్వే నివేదికలు అందజేశారు. అన్ని మున్సిపాలిటీల్లో గెలువబోతున్నామని జోస్యం చెప్పారు సీఎం రేవంత్. అయినా ఎన్నికల చివరి వరకు చాలా అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు చెప్పారు. ఇంకా ఎవరైనా రెబల్స్ ఉంటే.. వారిని రాజీ చేయాలని ఆదేశించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రభుత్వ సహాయ సహకారాలు: సీఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 03:పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు పూర్తి స్థాయి సహాయ సహకారాలు ఉంటాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. మంగళవారం నాడు రాజధాని అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ పురోగతిపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని విభాగాల్లో కొత్త విధానాలు ప్రవేశపెట్టి ప్లాంట్‌ను మరింత బలోపేతం చేయాలని వారికి సూచించారు. అలాగే కార్మికులు, ఉద్యోగుల సమర్థ వినియోగంతో మరిన్ని మంచి ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.






## నిరుద్యోగులను నమ్మించి నయవంచన రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3:పల్లె వెలుగు

తెలంగాణ నిరుద్యోగులను సీఎం రేవంత్ నమ్మించి నయవంచన చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెచ్చుకుంటోందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.

## కేంద్రం బడ్జెట్‌పై అంగన్వాడీల ఆగ్రహం

పల్లె వెలుగు



ఐసిడిఎస్‌కు కేంద్ర బడ్జెట్‌లో నిధులు సరిపడా కేటాయించకపోవడంపై అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 12న అంగన్వాడీ కేంద్రాలను మూసేసి ప్రాజెక్టు, మండల కేంద్రాల్లో భారీ నిరసనలు చేయనున్నట్లు ప్రకటించారు.

## మేడారం జాతర విజయవంతం: సీతక్క

హైదరాబాద్, ఫిబ్రవరి 03:పల్లె వెలుగు



ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంతమైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎక్కడా..ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు.ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా చెప్పారు.

## జీఎస్టీ నిధుల్లో నగరాలకు వాటా తప్పనిసరి

⇨ పట్టణాలకు బలమైన ఆర్థిక స్వయం ప్రతిపత్తి అవసరం

⇨ భారత ఆర్థిక వృద్ధికి ఇది ఆవశ్యం

⇨ ఆర్థిక నిపుణులు, మేధావులు

⇨ కేంద్రంలోని మోడీ పాలనలో నగరాల పరిస్థితి అగమ్యగోచరం

⇨ దేశ జీడిపిలో సగానికి మించిన వాటా అందిస్తున్న భారతీయ నగరాలు

## మధ్యస్థంగా వచ్చిన జీఓ చెర నుండి ఎస్బిఐ కాలనీ సర్వేనెం 2299 వాసులను కాపాడండి

**తహశీల్దార్ వద్ద కాలనీ వాసుల మొరా**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ఎస్బిఐ కాలనీ సర్వే నెం 2299లో పది, పదిహేను దశాబ్దాలుగా ప్రజలు స్థలాలు కొనుగోలు చేసి, మున్సిపాలిటీ అనుమతితో ఇండ్ల నిర్మాణలు చేసుకొని, ఇంటి కుళాయి పన్నులు చెల్లిస్తు ఉన్నారు. హటాత్తుగా 2018లో ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వక్ఫ్ ఆస్తులుగా ఏకపక్షంగా ప్రకటించింది. అప్పటి నుండి అస్తాలు క్రయవిక్రయాలు జరుగకుండా నిలబడిపోయినాయి. గృహ వాసులు చాలా ఆందోళనకు గురి అవుతూ కలెక్టర్ కు విన్నవిస్తే అక్కడి నుండి మళ్ళీ తహశీల్దార్ కు విన్నవించుకోమన్నారు. 2299 సర్వే నెం వాసులు తాము స్వయానా రాష్ట్ర మంత్రి ఫారూఖ్ ని కలిసిన తమ సమస్య పరిష్కారం కావడం లేదని తమకు ఆత్మహత్య సాదృశ్యంగా ఉందని అర్బన్ తహశీల్దార్ శ్రీనివాసులు వద్ద మొర పెట్టుకున్నారు. ఇంటి పట్టాలు, గృహ అనుమతి పత్రాలు , ఇంటి కుళాయి పన్ను రసీదులు తదితర డాక్యూమెంట్లు వెరిఫికేషన్ నిమిత్తం సమర్పించారు. జీఓ ఎంఎస్ నెం 310/26.07.2023 ప్రకారం 2299పై ఉన్న ఆంక్షలు తొలగించే అవకాశమున్న అధికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని, నంద్యాలలో తమకు న్యాయం జరుగక పోతే అందరు ముఖ్యమంత్రి ప్రజాదర్బార్ కు వెళ్ళటానికి సిద్ధం అవుతున్నట్లు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ సమద్, ఎస్పి బాషా, షేక్ మగ్బూల్, రేడియో బాషా, శ్రీనివాసులు, సతీష్, రమణ, హూసేన్, ఖాదర్ బాషా, నాగ శేషు తదితరులు ఉన్నారు.

## వైసీపీ నేతల ఇళ్లపై పెట్రోల్ బాంబులు

**రాష్ట్రంలో ఆటవిక పాలన నడుస్తోందని వైసీపీ లీగల్ సెల్ మండిపాటు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కబడుతున్నాయని,కూటమి ప్రభుత్వ హయాంలో గూండారాజ్యం నడుస్తోందని వైసీపీ లీగల్ సెల్ నాయకులు పి.శ్రీనివాసులు,ఎం ప్రతాప్ రెడ్డి,తిమ్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు,జోగి రమేష్ నివాసాలపై కర్రలు,రాడ్లు,పెట్రోల్ బాంబులతో జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాజకీయ విభేదాల పేరుతో ఇళ్లపై దాడులు చేయడం,ఇంట్లో ఉన్న మహిళలపై భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత అమానుషమని పేర్కొన్నారు.తప్పు ఉంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి గానీ,న్యాయం కోరిన వారిపై దాడులు చేయడం ఏ విధమైన ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు తప్పుగా అనిపిస్తే కోర్టుకు వెళ్లాలని,అంతేగానీ గూండాలను రెచ్చగొట్టి ఇళ్లపై దాడులు చేయడం దారుణమని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా?? లేక ఆటవిక రాజ్యమా?? అని ప్రశ్నించారు. తిరుపతి లడ్డులో కల్తీ లేదని సీబీఐ స్పష్టం చేసినప్పటికీ,ఆ అంశాన్ని వక్రీకరిస్తూ వైసీపీ నాయకులపై అవాకులు చవాకులు పేల్చడం సరికాదన్నారు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడం,దౌర్జన్యాలకు పాల్పడడం ద్వారా కూటమి ప్రభుత్వం డైవర్ట్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజల ప్రశ్నల నుంచి తప్పించుకునేందుకే ఇలాంటి దాడులు, బెదిరింపులకు దిగుతోందన్నారు. ఇలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఊరుకునేది లేదని,చట్టపరంగా గట్టి పోరాటం చేస్తామని వైసీపీ లీగల్ సెల్ నాయకులు హెచ్చరించారు. భవిష్యత్తులో వైసీపీ నాయకులపై ఇలాంటి దాడులు కొనసాగితే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమానికి సిద్ధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వైసీపీ లీగల్ సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పి శ్రీనివాసులు,నంద్యాల ప్రెసిడెంట్ ఏం.ప్రతాప్ రెడ్డి,అఫీషియల్ స్పోక్స్ పర్సన్ తిమ్మారెడ్డి, వివేకానంద రెడ్డి మరియు పలువురు నాయకులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎంజేపీ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**-ప్రిన్సిపాల్ రామమోహన్**

పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 3)



బేతంచెర్ల మండలం గోరుమానుకొండ గ్రామ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ గురుకుల పాఠశాల & జూనియర్ కళాశాల (బాలురు) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రామమోహన్ మంగళవారం ఓ ప్రకటన లో తెలిపారు. అయన మాట్లాడుతూ...5 తరగతి ప్రవేశ పరీక్ష బ్యాక్ లాగ్ 6,7,8 తరగతులు, ఇంటర్ ప్రవేశ పరీక్షకు ఫిబ్రవరి 4 నుండి మర్చి 4 వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.పూర్తి వివరాలకు ను సంప్రదించాలని అయన సూచించారు.

# వైసీపీ నిరసనలు ఉత్తుత్తివే-రాయలసీమలో నీటి కరువు ఎక్కడుంది

**-రాజకీయ ప్రయోజనాల కోసం 'కృత్రిమ' గొడవలు సృష్టిస్తున్నారు**

**-రూ. 12,441 కోట్లతో సాగునీటి రంగం పునరుద్ధరణ: కూటమి సర్కార్‌దే అసలైన రైతు పక్షపాతం**

**-మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, గిత్త జయసూర్య ధ్వజం**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

పోతిరెడ్డిపాడు సాక్షిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసనలు కేవలం రాజకీయ ఉనికిని చాటుకోవడానికి ఆడుతున్న నాటకాలని పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మండిపడ్డారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, వైసీపీ నేతలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని ఆధారాలతో సహా తిప్పికొట్టారు. సీమలో నీరు నిండుగా ఉంది.. కృత్రిమ సంక్షోభం ఎందుకు? - గౌరు చరితారెడ్డి. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు, జలాశయాల్లో ప్రస్తుతం నీటి లభ్యత పుష్కలంగా ఉందని స్పష్టం చేశారు. "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో వైసీపీ చేస్తున్నది దుష్ప్రచారం. తమ స్వార్థ రాజకీయాల కోసం లేని నీటి ఎద్దడిని సృష్టించి ప్రజలను అయోమయానికి గురిచేయాలని చూస్తున్నారు. క్షేత్రస్థాయిలో రైతులు సంతోషంగా సాగు చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయతను వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా చెరపలేదు" అని ఆమె ఉద్ఘాటించారు. వైసీపీ హయాంలో విధ్వంసం.. కూటమి హయాంలో వికాసం: గిత్త జయసూర్య. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ వైసీపీ వైఫల్యాలను ఎండగట్టారు. గత ఐదేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. భారీ నిధుల వెల్లువ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 12,441 కోట్లతో పెండింగ్‌లో ఉన్న సాగునీటి పనులను పూర్తి చేసి, వ్యవస్థను పునరుద్ధరించిందని తెలిపారు. వాస్తవాలకే పట్టం: "కాలువల్లో పారుతున్న నీరు, సాగులో ఉన్న పొలాలు మా పనితీరుకు నిదర్శనం. వైసీపీ నేతలు ఏసీ గదుల్లో కూర్చొని ఆరోపణలు చేయడం మానేసి, నేరుగా పొలాల దగ్గరకు వెళ్లి రైతులను అడిగితే అసలు నిజం తెలుస్తుంది" అని హితవు పలికారు. ఆశీర్వదిస్తున్న అన్నదాతలు: నిరంతరాయంగా నీరు అందుతుండటంతో రైతులు, వృద్ధులు స్వచ్ఛందంగా కూటమి నాయకులను ఆశీర్వదిస్తున్నారని, ఇది పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. తరలివచ్చిన నేతలు, రైతులు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, నీటి సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైసీపీ అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## కర్నూలు జీజీహెచ్‌కు 'కార్పొరేట్' ఊతం-రోగుల సేవలో మరిన్ని ట్రాలీలు

**-ఆర్కా, ఓమ్ని ఆసుపత్రుల ఉదారత: 6 పేషెంట్ ట్రాలీల విరాళం**

**-ఆక్సిజన్ సదుపాయంతో ప్రత్యేకంగా రూపకల్పన.. క్రిటికల్ కేర్ యూనిట్‌లో వినియోగం**

**-దాతలకు కృతజ్ఞతలు తెలిపిన సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (++ఎ)లో చికిత్స పొందుతున్న పేద రోగులకు మెరుగైన సేవలందించే దిశగా నగరంలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులు తమ ఉదారతను చాటుకున్నాయి. రోగుల తరలింపు కోసం ఆర్కా హాస్పిటల్ మరియు ఓమ్ని హాస్పిటల్ యాజమాన్యాలు సంయుక్తంగా 6 అధునాతన పేషెంట్ ట్రాలీలను విరాళంగా అందజేశాయి. అవసరానికి తగ్గ సాయం..మంగళవారం ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆర్కా హాస్పిటల్ వారు 3 ట్రాలీలను, ఓమ్ని హాస్పిటల్ వారు మరో 3 ట్రాలీలను ఆసుపత్రి అధికారులకు అందజేశారు. ఈ ట్రాలీలను రోగుల తరలింపుతో పాటు, అత్యవసర సమయాల్లో ఆక్సిజన్ సిలిండర్లను సులభంగా అమర్చుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించడం విశేషం. క్రిటికల్ కేర్ యూనిట్‌లో సేవలు.. ట్రాలీలను స్వీకరించిన అనంతరం అడిషనల్ డీఎంఈ మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగుల రద్దీ దృష్ట్యా ఇటువంటి దానధర్మాలు ఎంతో మేలు చేస్తాయని కొనియాడారు. విరాళంగా వచ్చిన ఈ 6 ట్రాలీలను తక్షణమే క్రిటికల్ కేర్ యూనిట్ లో అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను వేగంగా తరలించడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. సామాజిక




బాధ్యతగా ముందుకొచ్చిన ఆసుపత్రుల యాజమాన్యాలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు.పాల్గొన్న ప్రముఖులు: ఈ విరాళం అందజేత కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లుతో పాటు డాక్టర్ వెంకటరమణ, ఆసుపత్రి నోడల్ ఆఫీసర్లు శివబాల, డాక్టర్ క్లింటన్, ఆర్కా హాస్పిటల్ సీఈఓ శ్రీనివాస్ తాంబే మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వాతావరణ పర్యవేక్షణకు ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు

**-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఖచ్చితమైన, రియల్ టైమ్ వాతావరణ పర్యవేక్షణ కోసం ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు నిరంతర డేటాను అందిస్తాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలోని ఏపీ ట్రాన్స్ కో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాన్ని (ఉాబొ) కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు ఆర్టీజీఎస్ కు అనుసంధానం అయ్యాయన్నారు. ఈ కేంద్రం ద్వారా వర్షపాతం, నేలలో తేమ, వాతావరణ పీడనం, గాలి, ఉష్ణోగ్రత వంటి వివరాలు ఆటోమేటిక్ గా ఆన్లైన్ లో నమోదు అవుతాయని తెలిపారు. తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందస్తు





హెచ్చరికలు జారీ చేయడానికి, వ్యవసాయ ప్రణాళికలు రూపొందించడానికి సంబంధిత వాతావరణ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కేంద్రానికి సంబంధించిన యంత్రాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఓ భారతి, డివైఎస్ఓ భాస్కర్, రామాంజనేయులు, ఏ ఎస్ ఓ సరళ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కూడళ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :





కర్నూలు నగరంలోని కూడళ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహన రాకపోకలు సులభతరం చేయడమే లక్ష్యంగా అవసరమైన ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటు చేసి వాటిని ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ఆయన శివాజీ మహారాజ్ ఛత్రపతి (వై.జంక్షన్) కూడలిని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని కూడళ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కూడలిని రూ.54 లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణ మూర్తి, డిసిపి వెంకటరమణ, డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిపిఈ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఆటోనగర్ లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం -ఎస్ డి పి ఐ

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
ఆటోనగర్ ను సందర్శించి అక్కడి , కార్మికులను అడిగి ఆటోనగర్ సమస్యలు ఎస్ డి పి ఐ నాయకులు అడిగీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకు మాత్రం నారా చంద్రబాబు నాయుడు ఆటోనగర్ అని పేరుతో పెద్ద బోర్డు ఆటోనగర్ అభివృద్ధిలో మాత్రం శూన్యం అన్నారు. ఎస్ డి పి ఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల పార్లమెంటు కాంటెస్ట్ అభ్యర్థి హాఫిజ్ అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ ఆటోనగర్ కార్మికులు ప్రశ్నిస్తే నాయకులు మాత్రం హామీలు ఇవ్వడానిక తప్ప పనుల విషయంలో మాత్రం శూన్యం నంద్యాల ఆటోనగర్ లో మౌలిక వసతుల కల్పించడంలో నేడు పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఆటోనగర్ కార్మికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని నంద్యాల ఆటోనగర్ ప్రాంతం నేడు అధికారుల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఉదాహరణగా మారింది. పూర్తిగా ధ్వంసమైన రోడ్లు, మురుగుతో నిండిన కాలువలు, తాగడానికి కూడా దొరకని మంచినీరు ఇవే నంద్యాల ఆటోనగర్ కార్మికుల రోజువారీ జీవితంగా మారిందని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఫాజిల్ దేశాయి మాట్లాడుతూగత 30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు మారుతున్నారు తప్ప నంద్యాల ఆటోనగర్ కార్మికుల యొక్క దుస్థితి మాడటం లేదని





నంద్యాల ఆటోనగర్ లో 3 అడుగుల లోతులో మట్టి రోడ్లు గుంతల మయం కావడంతో రిపేరి చేయించుకోవడానికి ఎటువంటి వాహనాలు ఆటోనగర్ లోపలికి రాకపోవడం వలన వ్యాపారాలు లేక ఆటోనగర్ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని నంద్యాల ఆటోనగర్లో గత 30 సంవత్సరాలుగా సరైన రోడ్డు లేక దుమ్ము, దులి, దుర్వాసన వల్ల ఆరోగ్యం క్షీణించి ఆటోనగర్ కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారని ఆటోనగర్ కార్మికులు ప్రశ్నిస్తే నాయకులు మాత్రం హామీలు ఇవ్వడానిక తప్ప పనుల చేసే విషయంలో మాత్రం శూన్యం అని ప్రభుత్వాధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నించారు. ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నంద్యాల ఆటోనగర్లో రోడ్లు గుంతలమయం అయి, వాహనాలు నడవలేని స్థితి. ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేడు మురికి కాలువలు లేక మురుగు నీరు రోడ్లపైకి వచ్చి, దోమల బెడదతో కార్మికుల ఆరోగ్యం ప్రమాదంలో పడింది. రిపేరికి వచ్చే వాహనాల రాకపోకులకు ఇబ్బందిగా మారింది మంచినీరు నిత్యావసరమైన తాగునీరు సరఫరా విఫలం. కార్మికులు ఖర్చు చేసి ట్యాంకర్లపై ఆధారపడాల్సిన దుస్థితి. ఇన్ని సమస్యలు ఉన్నా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మౌనంగా ఉండటం దుర్మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ కార్యదర్శి మక్బూల్ హుస్సేన్, జిల్లా కార్యదర్శులు సుల్తాన్,కరిముల్లా జిల్లా కోశాధికారి సమీవుల్లా, నంద్యాల అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాజీద్ ఖాన్, నంద్యాల అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు అత్తర్ హుస్సేన్, ఈశ్వర్ రెడ్డి, రిజ్వాన్ ఆలం, శెక్షావలి, కరిముల్లా పాల్గొన్నారు.

# విద్యార్థులు సెల్ ఫోన్లు,టీవీల వాడకాన్ని తగ్గించాలి

**-కంటి వైద్యాధికారి జి. కృష్ణమోహం రెడ్డి.**

**మహానంది, పల్లె వెలుగు**
విద్యార్థులు సెల్ ఫోన్లు,టీవీల వాడకాన్ని తగ్గించాలని జిల్లా అంధత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి జి. కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, 37 మంది దృష్టిలోపం విద్యార్థులకు అద్దాలు పంపిణీ చేశారు. డాక్టర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దృష్టి లోపం గల విద్యార్థులు ప్రభుత్వం సరఫరా చేసిన కంటి అద్దాలు తప్పనిసరిగా వాడాలన్నారు. పుస్తక పఠనం 25 సెంటీమీటర్ల నుంచి 30 దూరంలో ఉంచుకొని మంచి వెలుగులో చదువుకోవాలన్నారు. దృష్టిలోపాలను





నివారించాలంటే పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వయసులో ఒక లక్ష ఇంటర్నేషనల్ యూనిట్స్ 'విటమిన్ ఏ' ద్రావణం ఇవ్వాలన్నారు. ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రెండు లక్షల ఇంటర్నేషనల్ యూనిట్స్ 'విటమిన్ ఏ' ద్రావణం తప్పక ఇవ్వాలని, విటమిన్ ఏ లోపం, దృష్టిలోపాలు, అంధత్వాన్ని నివారించవచ్చు అన్నారు. వైద్యాధికారులు డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి, డాక్టర్ వెంకటరెడ్డిలు మాట్లాడుతూ... ఆహారంలో ఎక్కువగా ఆకుపచ్చని ఆకుకూరలు, కూరగాయలు ,పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, సిహెచ్ఓ నాగమల్లేశ్వరి, తెలుగుదేశం పార్టీ నాయకురాలు శశికళ కొండారెడ్డి, పాఠశాల చైర్మన్ హుస్సేన్ భాష, నాగేశ్వరరావు,ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిద్దాం

**-మోడీ కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతికటిద్దాం.**
**-ఈనెల 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం కోసం కరపత్రం విడుదల.**
**-కార్మికులకు ఏఐటియుసి పిలుపు.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
నాలుగు లేబర్ కోడ్స్ రద్దు రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సెమ్మను జయప్రదం చేయాలని స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు పి. మురళీధర్ నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమన శ్రీనివాసులు డి.శ్రీనివాసులు గవర్నమెంట్ హాస్పటల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాణి ఆటో యూనియన్ నాయకులు ప్రసాద్, ఆనంద్ ర్యాలీ ఆటో యూనియన్ నాయకులు ఏడుకొండలు సమ్మె కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ ఎజెండా మరింత నిర్దాక్షణంగా అమలు జరపడం 2025 నవంబర్ 21 తేదీ నుండి నాలుగు కార్మిక కోడ్స్ ను అమలు చేయాలని పూనుకున్నారు. ఈ కోడ్స్ వలన కార్మికులకు చాలా అన్యాయం జరుగుతుందని పోరాడి సాధించుకున్న త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నింటినీ రద్దు చేయడం చాలా అన్యాయం దుర్మార్గమని పి. సుంకయ్య మురళీధర్ ఆగ్రహించారు. కార్మిక నాలుగు లేబర్ కొడ్స్ అమలు అయితే కార్మికుల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని కార్మికులు యూనియన్ రిజిస్ట్రేషన్ గుర్తింపు సమిష్టి బేరాసారాల హక్కు సమ్మె హక్కు ఆందోళన చేసే హక్కు తీవ్రమైన ప్రమాదంలో పడిపోయే పరిస్థితి ఉందని, అందుకనే ఈ కార్మిక వ్యతిరేక విధానానికి ఫిబ్రవరి 12న అన్ని రంగాల కార్మికులు ఉద్యోగులు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటితరంగా కార్మికులు స్కీం వర్కర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు పెద్ద ఎత్తున ప్రతిఘటించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భారత దేశానికి సంపదను సృష్టిస్తున్న సేవలందిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పడం అదాని అంబానీ అనేక ప్రైవేట్ సంస్థలకు దేశ సంపదను కొల్లగొట్టే ఇలాంటి వారికి దొంగలకు తాళం



చెవి ఇచ్చినట్లు కాదా స్వాధీనం చేయడం దేశద్రోహం కాదా! అన్నారు రాజ్యాంగం ఇచ్చిన సార్వభౌమధికారానికి భంగం కలిగించి కార్పొరేట్లకు సామ్రాజ్యవాదులకు తొత్తులుగా మారిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఘటన ఉద్యమానికి కష్టించి పని చేసే ప్రతి శ్రామికుడు ఉద్యమంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అసంఘటిత రంగ కార్మికులైన ఆటో హమాలీ స్ట్రీట్ వండర్స్ వ్యవసాయ కూలీలు వెల్డర్స్ చికెన్ మటన్ షాపుల్లో పని చేసే వర్కర్స్ స్కూటర్ మెకానికులు స్కీం వర్కర్లైన అంగన్వాడీ, ఆశ మధ్యాహ్నం భోజన పథకం, స్కూల్ స్కావెంజర్స్,104,108 ఆరోగ్య మిత్ర, ఆర్పీలు,యానిమేటర్లు విద్యుత్తు మీటర్ రీడర్స్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు మున్సిపల్ మెడికల్,ఆర్టీసీ,విద్య,ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు అనేక రంగాల్లో పనిచేసే కార్మికులందరికీ హక్కుల సాధన కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం కార్మిక హక్కులు సాధించుకుందాం. కార్మికులను శ్రమ దోపిడీ చేసే పాలకుల ప్రభుత్వాలను కూల్చే వరకు అలుపెరుగని పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఉద్యోగుల బకాయిలు బడ్జెట్‌లో చూపాలి

**ఎంఎల్సీ ఇసాక్ భాషను కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వినతి.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన వేల కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కోరారు. ఇప్పటికే మంజూరైన వేతన సవరణ, డి.ఎ. విడతలు, సరెండర్ లీవులు తదితర ఆర్థిక ప్రయోజనాల చెల్లింపుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం



మేరకు ఫిబ్రవరి 2న నంద్యాల శాసన మండలి సభ్యుడు ఇసాక్ భాషను జిల్లా సంఘ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో పెండింగ్ బకాయిలకు కేటాయింపులు చూపించడంతో పాటు, సిట్టింగ్ లేదా విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో వేతన సవరణ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మధ్యంతర భృతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సి.పి.ఎస్. రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్‌పై ప్రభుత్వం విధాన నిర్ణయం ప్రకటించాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు సి.పి.ఎస్., జి.పి.ఎస్. విధానాలపై సమీక్ష చేసి పరిష్కారం చూపాలని అభ్యర్థించారు. ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సభలో ప్రస్తావిస్తానని ఎంఎల్సీ ఇసాక్ భాష హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం, మహిళా విభాగం, పెన్షనర్ల విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులారా ఆలోచించండి, విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దు

**దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పడిగే వెంకటరమణ**





**బద్వేల్, ఫిబ్రవరి 3(పల్లె వెలుగు)**
గురుబ్రహ్మ , గురు విష్ణు, సాక్షాత్ పరబ్రహ్మ, అనే నానుడి నుండి ఉపాధ్యాయులు గౌరవంగా ఉండాలని తమ పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల గౌరవంగా మెలగాలని, వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే దేహశుద్ధి జరుగుతుందని అన్నారు, పోరుమామిళ్ల మండలం, కొండు గారి పల్లె దళితుల వాడలో ఉన్న పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న అమ్మాయి పట్ల పాఠశాల ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకుని కునే విధంగా ఉందని తండ్రి లాంటి గురువులే కామ క్రోధులై అమ్మాయిలు పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ఉపాధ్యాయ లోకానికి మా యాన్ని మచ్చగా ఉందని అన్నారు, చిన్న పాపని చూడకుండా తన పాఠశాలలో చదివే విద్యార్థిని పట్ల కామంతో కళ్ళు మూసుకుపోయి ఆ అమ్మాయి తగలడానిచోట తగిలి కామం తీర్చుకోవడం సహించరాని నేరమని అన్నారు, ఒక దళిత విద్యార్థిని పట్ల నీచంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుని ఏ విధంగా శిక్షించాలో సభ్యసమాజం ఆలోచించాలని అన్నారు, కొండు గారి పల్లె దళిత కాలనీలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయుడు తాగిన మైకంలో చిన్న పిల్లల పట్ల ప్రవర్తించిన తీరు సహించరాని నేరమని అన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించి ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించాలని, మరొకచోట ఇటువంటి జరగకుండా చూడాలని , ఉపాధ్యాయుల ఏడ ఉండే గౌరవాన్ని ఇటువంటి ఉపాధ్యాయులను బహిష్కరించాలని అన్నారు, జిల్లా అధికారులు వెంటనే స్పందించి అతనిపై యాక్షన్ తీసుకొని భవిష్యత్తులో ఆడపిల్లల పట్ల గౌరవంగా మెలిగేటట్లు చూడాలని అన్నారు.

# వెనిజులా వ్యాప్తంగా ప్రజల వినూత్న నిరసనలు




**ఫిబ్రవరి 3(పల్లె వెలుగు)**
అధ్యక్షుడు మదురో, ప్రథమ మహిళ సిరిలా ఫ్లోర్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వెనిజులా ప్రజలు దేశవ్యాప్తంగా వినూత్న నిరసన చేపట్టారు. దేశ రాజధాని కారకాస్ సహా పలు నగరాల్లో సోమవారం రాత్రి నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు జాగరణ చేశారు. ప్లకార్డులు ప్రదర్శించడంతో పాటు పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు.

## కుటుంబ సమగ్ర సర్వేను వేగవంతం చేయండి

**-ఎంపీడీవో సావిత్రి**

**దొర్నిపాడు ఫిబ్రవరి3 పల్లె వెలుగు న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వేను కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఎంపీడీవో సావిత్రి అన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొర్నిపాడు మండలంలో 8881గృహాలు ఉన్నాయని వీటిలో ఇప్పటివరకు 5 వేల 50 కుటుంబాల సర్వే చేయడం జరిగింది అన్నారు, మిగతా 3827 కుటుంబ సర్వేలను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని ఆమె సచివాలయ పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులనుఆదేశించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

## తిరుపాడు గ్రామంలో శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం




**ఫిబ్రవరి-3 పల్లె వెలుగు**

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం తిరుపాడు గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఆ పరమేశ్వరుడి అనుగ్రహంతో మరియు గ్రామ ప్రజల, సహాయార్థుల సహకారములతో శ్రీశైలం కాలినడకన వెళ్లే భక్తులకు అన్న ప్రసాద వితరణ, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం చాలా విజయవంతం నిర్వహించడం జరిగింది.ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 06 తేదీటశుక్రవారంఊ 2026 నుండి ఈ దైవా కార్యక్రమం చేయుటకు నిర్ణయిచటం జరిగింది.కావున ఫిబ్రవరి 06 తేదీ నుండి నంద్యాల, నందికొట్కూరు రూట్ లో వెళ్లే ప్రతి శివస్వాములు మరియు భక్తులు మా ఈ చిన్న సేవకార్యక్రమ అతిద్యాన్ని స్వీకరినించి, అలాగే మీకు తెలిసిన వారికి, ఈ రూట్ లో వెళ్లే వాళ్ళకి కూడా తెలియస్తు అందరు సద్వినియోగ పరుచుకోవాలని కార్యనిర్వాహన సభ్యులు బొమ్మన యుగంధర్ రెడ్డి, బొమ్మన మురళీధర్ రెడ్డి, బివిఎన్ రాజు,శివ, సునీల్, గ్రామంలోని శివస్వాముల మరియు గ్రామ ప్రజలందరి తరుపున మనవి.

## రైతులు అధైర్య పడవద్దు ప్రతి ఒక్కరికి యూరియా అందిస్తాం: రవీంద్రారెడ్డి

**బద్వేల్, ఫిబ్రవరి 3( పల్లె వెలుగు)**

కాశి నాయన బద్వేల్ మండలానికి రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. ప్రతి రైతు సేవా కేంద్రానికి యూరియా అందుతుందని ప్రతి ఒక్క రైతుకు సరిపడా యూరియా అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. కావున రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. రంపాడు రైతు సేవ కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారనే విషయం మా దృష్టికి వచ్చిందన్నారు.రంపాడు రైతు సేవా కేంద్రం లో 350 బస్తాల యూరియా అందుబాటులో ఉందన్నారు. బుధవారం 350 బస్తాలు వస్తాయని తెలిపారు. మండలానికి కావాల్సిన అంత యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు .రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు కాశినాయన మండల టిడిపి నాయకుడు పోలిరెడ్డి ఉన్నారు.



# పన్ను ఎగవేతదారులకు రెడ్ నోటీసులు





**-నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**

**-అప్పటికి చెల్లించకపోతే కుళాయి కనెక్షన్ కట్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో ఏడాదికి పైగా నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా ఉన్న మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో నోడల్ అధికారులు, రెవెన్యూ విభాగ సిబ్బందితో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పన్ను ఎగవేతను అరికట్టి ఆదాయ వనరులను బలోపేతం చేయడం లక్ష్యంగా బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని తెలిపారు. దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్నప్పటికీ నిర్దిష్ట గడువులోగా బకాయిలు చెల్లించని పక్షంలో కుళాయి కనెక్షన్లు నిలిపివేయడం వంటి చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్నులు సమయానికి చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, స్వచ్ఛందంగా బకాయిలు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈ గిరిరాజ్, డిఈఈలు పవన్, క్రిష్ణలత, నరేష్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# పశు వసతి గృహాలకు స్థల సేకరణ చేపట్టాలి





**జంతువుల జనన నియంత్రణ చర్యలు అత్యవసరం.**

**వీధి శునకాలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ తప్పనిసరి.**

**అక్రమ గోవధశాలలపై కఠిన చర్యలు.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ప్రమాదాల వల్ల గాయపడిన జంతువుల సంరక్షణ కోసం అవసరమైన పశు వసతి గృహాల ఏర్పాటుకు తగిన స్థల సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా జంతు సంరక్షణ చట్టం కింద ఏర్పాటైన డిస్ట్రిక్ట్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ (డీఎస్పీసీఏ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిపిఓ లలితాబాయి, డిఈఓ జనార్ధన్ రెడ్డి, జంతు సంరక్షణ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, అఖిల, బసవరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పశువుల ఆహార సరఫరా, గోశాలల నిర్వహణ, వీధి శునకుల నియంత్రణకు అవసరమైన నిధుల సమీకరణపై సమగ్ర, వ్యూహాత్మక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో సుమారు 30 వేల వీధి కుక్కలు ఉన్నాయని, వీటి కారణంగా నందికొట్కూరు, బనగానపల్లె, బేతంచర్ల మండలాల్లో కుక్కల కాటుతో చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జంతువుల జనన నియంత్రణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని, ముఖ్యంగా వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ మరియు వాక్సినేషన్ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జంతు సంరక్షణ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, అఖిల మాట్లాడుతూ, వాక్సినేషన్ కోసం పట్టుకున్న కుక్కలను తిరిగి అదే వీధిలో వదిలేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే స్టెరిలైజేషన్ గన్స్ వినియోగం, వాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం, అక్రమ గోవధశాలల నిర్మూలన దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, అక్రమ కార్యకలాపాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిటీ సభ్యుడు బసవరాజు మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అక్రమ గోవధ మరియు నందుల వధశాలలు కొనసాగుతున్నాయని తెలిపారు. మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గాంధీనగర్ నుంచి రైల్వే లైన్ వరకు ప్రతి శనివారం ఉదయం ఐదు అక్రమ వధశాలలు పనిచేస్తున్నాయని, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జోసెఫ్ కాన్వెంట్ సమీపంలో ప్రతి శనివారం రాత్రి అక్రమ గోవధ జరుగుతోందని వివరించారు. అలాగే ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిగడ్డ ప్రాంతంలో సుమారు 12 అక్రమ వధశాలల్లో గర్భంతో ఉన్న గోవులను కూడా బహిరంగంగానే వధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాంద్ బాడ ప్రాంతంలో రోజూ రోడ్డుపై గోమాంసం విక్రయం జరుగుతోందని, ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో, ప్రభుత్వ ఆసుపత్రి పక్కన, పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద కూడా అక్రమ వధశాలలు కొనసాగుతున్నాయని, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్వయంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అంతకుముందు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జంతు సంరక్షణ చట్టం కింద ఏర్పడిన కమిటీ యొక్క నియమ నిబంధనలు, విధి నిర్వహణ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు.

## రూ. కోటి వ్యయంతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి భూమి పూజ

**కల్లూరు అర్బన్ 30, 31 వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



పాణ్యం నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే మరియు టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 30, 31 వార్డులలో సుమారు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. వార్డుల వారీగా అభివృద్ధి పనులు:31వ వార్డు: శరీన్ నగర్, రాఘవేంద్ర నగర్, మరియు సాయి నగర్ పార్క్ ప్రాంతాల్లో రూ. 60 లక్షల నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను ప్రారంభించారు. 30వ వార్డు: శరీన్ నగర్ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. డ్రైనేజీ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.కె. శ్రీనివాసరావు, శైలజ యాదవ్, రామకృష్ణ, మాజీ ఎంపీపీ వాకటి మాధవి పాల్గొన్నారు. అలాగే జనసేన నాయకులు షబ్బీర్, బీజేపీ నాయకులు కొట్టే చెన్నయ్య, పుల్లయ్య గౌడ్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి





**సి బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 3**

సి.బెళగల్ మండలంలోని కంబదహాల్ గ్రామ రైతు సేవ కేంద్రాల యందు పొలం పిలుస్తుందనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ నిర్వహించారు. రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం రబీలో సాగు చేస్తున్నటువంటి పంటలను పరిశీలించడం జరిగినది. అందులో ముఖ్యంగా ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న మరియు శనగ పంటలు సాగు అవుతున్నట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు. మొక్కజొన్నలో ప్రస్తుతం తీసుకోవాల్సిన సమగ్ర సస్యరక్షణలు గురించి రైతులకు వివరించారు మొదటగా మొక్కజొన్న విత్తనం వేసే ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు విత్తన శుద్ధికి ఫోర్టెంజా డుయె మందు ద్రావణాన్ని కలుపుకొని 6 ఎమ్ ఎల్ ఫర్ ఒక కేజీకి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పురుగు ఆశించకుండా అంతర పంటలు అయినటువంటి కంది గాని సోయాబీన్ గాని అంతర పంట వేసుకోవాలని తెలిపారు. పది నుంచి 20 రోజుల్లో మొదటగా కాండం తొలుచు పురుగు ఆశిస్తుంది దీని నివారణకు ఆసిఫేట్ 1.5 గ్రామ్ లేదా ఇమ్మిడా క్లోరోప్రైడ్ 0.3 మిల్లీమీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా నత్రజని భాస్వరం పొటాషియం ఎరువులు సమపాళ్లలో పంటకు అందించాలని తెలిపారు. అదేవిధంగా పంట వేసిన 70 రోజుల నుంచి 80 రోజుల కాలవ్యవధిలో మొక్కజొన్న పై ఎక్కువగా గొంగళి పురుగు మరియు కత్తెర పురుగు ఆశించినట్లయితే దాని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు లేదా స్పైనోసాడ్ 60 ఎమ్.ఎల్ లేదా ఎదిగిన గొంగళి పురుగు నివారణకు 10 కిలోల తౌడు రెండు కిలోల బెల్లం రెండు లీటర్ల నీరు కలిపి 24 గంటలు పులియబెట్టి ఆ మిశ్రమానికి 10 గ్రాముల థయోడికార్బ్ మందును కలిపి సాయంత్రం వేళలో సుడులలో పడేటట్లు వేసుకోవాలి. ఒక ఎకరంనకు సుడులు లేదా మొవ్వ లోపలి ఆకులు పూర్తిగా తడిచేటట్లు అవసరాన్ని బట్టి రెండు నుంచి మూడుసార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. రబీలో సాగు చేస్తున్నటువంటి పంటలను ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ అధికారుల సలహా సూచనలు పాటించాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు శిరీష,హిమబిందు మరియు ఆ గ్రామ రైతు సేవ కేంద్ర ఇన్చార్జ్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రవి సాగర్, శేఖర్ రైతులు పాల్గొన్నారు.

# కర్నూలులో వైభవంగా 'భానుసప్తమి' వేడుకలు

**-ఫిబ్రవరి 8న శ్రీ సూర్యనారాయణ స్వామి సన్నిధిలో ప్రత్యేక హోమాలు, ఆరాధనలు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

లోక కళ్యాణం మరియు విశ్వశాంతిని కాంక్షిస్తూ, శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో కర్నూలులోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో మాఘ మాస పుణ్యకాలం, భానుసప్తమి (ఆదివారం, ఫిబ్రవరి 8) సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.కార్యక్రమ వివరాలు: సమయం: ఉదయం 7:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు. విశేష సేవలు: త్రిచ, మహాసౌర, అరుణ పూర్వక సూర్య మండల ఆరాధన, సూర్య నమస్కారములు, శ్రీ మహా గణపతి మరియు అరుణ హోమము శాస్త్రోక్తంగా నిర్వహించబడును. భక్తుల కోసం సేవా వివరాలు: ఆయురారోగ్యాలు, ఐశ్వర్య ప్రదాత అయిన సూర్యభగవానుని ఆరాధనలో భక్తులు ఈ క్రింది సేవల ద్వారా పాల్గొనవచ్చు: యంత్ర ఆరాధన: రూ. 1000/- అరుణ హోమం: రూ. 2500/- ఆరాధన, హోమం సంకల్పం: రూ. 516/- సూర్య అర్ఘ్యప్రదానం: రూ. 116/- పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం ఉంటుంది. విశేష ఫలప్రదమైన ఈ భానుసప్తమి వేడుకల్లో భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: మరిన్ని వివరాలకు లేదా సంకల్పం నమోదు కోసం 9866800220, 7981012787 లేదా ల్యాండ్ లైన్ 08518-234388 నంబర్లను సంప్రదించవచ్చు. ఫీజు చెల్లింపులకు నంబర్ 8896123777 అందుబాటులో ఉంది.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం: బీఎస్పీ పిలుపు

**-ఎమ్మిగనూరులో జిల్లా స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం**

**-గ్రామ స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాలి: రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ**






**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) సత్తా చాటడమే లక్ష్యంగా కార్యకర్తలు నడుం బిగించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో నిర్వహించిన 'కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ స్థాయికి పార్టీ కార్యాచరణ: ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. గత నెల 29న జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశ నిర్ణయాలను వివరించారు. వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియు కౌన్సిలర్ ఎన్నికల్లో పార్టీ ఎంత బలంగా ఉంటే, భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను అంత సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు పకడ్బందీ కార్యాచరణను సిద్ధం చేశామని తెలిపారు. ముఖ్య నేతల సమక్షంలో ఉత్సాహంగా సమావేశం: రాష్ట్ర భాయిచార కన్వీనర్ బోయ రవికుమార్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికారం దిశగా అట్టడుగు స్థాయి నుంచి కేడర్‌ను సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు గుదిపి సామేలు పాల్గొని స్థానిక ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. పాల్గొన్న నాయకులు: ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య, బీఎస్ఎఫ్ జోనల్ ఇన్‌చార్జ్ బొగ్గుల హనుమన్న, నియోజకవర్గ అధ్యక్షులు బంగారప్ప, ఫయాజ్, యాకోబులతో పాటు మండల స్థాయి నాయకులు చంద్ర, బాలు, లక్ష్మన్న, అబ్రహం, మాలపల్లి సుధా, గిరి, చిన్న మహదేవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శివ భక్తులకు 'భిక్ష' సిద్ధం చేస్తుండగా గ్యాస్ ప్రమాదం







**-బండి మెట్టలో చెలరేగిన మంటలు.. ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి గాయాలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని పాత నగరం బండి మెట్ట ప్రాంతంలో మంగళవారం భారీ గ్యాస్ ప్రమాదం చోటు చేసుకుంది. అంబ భవాని ఆలయ సమీపంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అసలేం జరిగిందంటే. స్థానికులు మరియు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబ భవాని ఆలయ సమీపంలో నివసించే ఓ కుటుంబం శివ మాల ధరించిన భక్తులకు 'భిక్ష' (భోజనం) ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ ఖాళీ అవ్వడంతో కొత్త సిలిండర్‌కు రెగ్యులేటర్ మారుస్తున్నారు. అయితే, అదే సమయంలో పక్కనే ఉన్న దేవుడి గదిలో దీపం వెలుగుతుండటంతో, లీకైన గ్యాస్ ఒక్కసారిగా మంటల రూపంలోకి మారి ఇల్లంతా వ్యాపించింది. ఈ హఠాత్పరిణామంతో అప్రమత్తమయ్యే లోపే ఇంట్లోని నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది: ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసి పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో వంటగదిలోని సామాగ్రి పూర్తిగా కాలిపోయి నష్టం వాటిల్లింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పన్ను వసూళ్లకు పరుగులు

**-ఏడవ తేదీలోగా 80 శాతం లక్ష్యం**

**-7న పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమిషనర్ రాక?**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 3 :**

గ్రామీణ ప్రాంతాలలో ఇంటి పన్ను వసూళ్లకు గాను పంచాయతీ కార్యదర్శులను సంబంధిత అధికారులు పరుగులు పెట్టిస్తున్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంటి పన్నులు వసూలు చేయకపోతే శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అధికారులు సున్నితంగా హెచ్చరికలు జారీ చేస్తూ ఉన్నారు. మండల స్థాయి అధికారులు మొదలుకొని డివిజన్ స్థాయి అధికారులు సైతం గ్రామపంచాయితీలను సందర్శించి ఇంటిపన్ను వసూళ్లను వేగవంతం చేయాలని సూచిస్తున్నారు. నాలుగు రోజులక్రితమే ఆత్మకూరు డీల్ డి వో అన్వరా బేగం బి. కోడూరు గ్రామాన్ని సందర్శించారు. ఫిబ్రవరి 15వ తేదీ లోగా ఇంటి పన్ను వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. తాజాగా జిల్లా పంచాయతి అధికారి లలితాబాయ్ మంగళవారం డిప్యూటీ ఎంపీడీఓ లతో టెలి కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఇంటి పన్ను వసూళ్లలో వెనకబడ్డ పంచాయతీ లను గుర్తించి, వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 7వ తేదీ లోగా 80 శాతం వసూలు చేసి తీరాల్సిందే నంటూ ఆర్డర్ వేసినట్లుగా తెలుస్తుంది. ఈ నెల 7న రాష్ట్ర పంచాయతీ రాజ్ అసిస్టెంట్ కమిషనర్ నంద్యాల జిల్లాకు వస్తున్నట్లుగా సమాచారం. నంద్యాల జిల్లాలో మంగళవారం నాటికి 45.6శాతం పన్ను వసూలు అయినట్లుగా సమాచారం. అసిస్టెంట్ కమిషనర్ నంద్యాలకు వచ్చేనాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు పన్ను వసూళ్లు చేయాలని కార్యదర్శులందరిని గట్టిగా జిల్లా పంచాయతి అధికారి టెలికాన్ఫెరెన్స్ లో హెచ్చరించినట్లు సమాచారం. బండిఆత్మకూరు మండలంలో పరమటూరు, రామాపురం, లింగాపురం, కాకనూరు, బి కోడూరు గ్రామ పంచాయతీలు ఇంటిపన్ను వసూళ్లలో 50శాతం లక్షానికి చేరువలో ఉన్నాయి. రామాపురం గ్రామ పంచాయతీ 60.19శాతం అగ్రస్థానంలో ఉంది. వసూళ్లలో ఈర్నపాడు 7.2 శాతం, కడమలకాలువ పంచాయతీ 11.8శాతం కాగా, నారాయణాపురం పంచాయతీ 25.7శాతంలో ఉంది. ఈర్నపాడు, కడమలకాలువ గ్రామ పంచాయతీలకు, రెండు నెలల కాలం నుండి రెగ్యులర్ కార్యదర్శులు లేరు. రెండు గ్రామ పంచాయతీల కార్యదర్శులు పదోన్నతిపై బదలి అయి వెళ్లిపోయారు. అప్పటినుండి రెండు గ్రామాలకు ఇంచార్గీలే పని చేస్తున్నారు.ఈ కారణంగా ఈర్నపాడు, కడమలకాలువ, గ్రామాలలో పన్ను వసూళ్లు చేయడం కష్టసాధ్యంగా మారుతూవుంది.

# మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

**కేసుల పరిష్కారానికి ఇదొక మంచి అవకాశం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో వచ్చే నెల మార్చి 14, 2026న (శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. పరిష్కరించుకోదగ్గ కేసులు: ఈ లోక్ అదాలత్ ద్వారా ఈ క్రింది కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు: సివిల్ కేసులు మరియు భూ సేకరణ కేసులు. మోటార్ వాహన ప్రమాద కేసులు. వివాహ సంబంధిత వివాదాలు. మున్సిపల్ టాక్స్ చెల్లింపుల కేసులు.రాజీ పడదగిన అన్ని రకాల క్రిమినల్ కేసులు. ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ ప్రారంభం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. కబర్థి ఆదేశాల మేరకు, ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లోని అన్ని కోర్టుల్లో ప్రతిరోజూ ప్రీ-లోక్ అదాలత్ సిట్టింగ్స్ జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. కక్షిదారులకు విజ్ఞప్తి: ముఖ్యంగా పదేళ్ల కంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులను ఈ ప్రీ-సిట్టింగ్స్ ద్వారా త్వరగా పరిష్కరించుకోవాలని ఆయన కక్షిదారులకు సూచించారు. కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను తగ్గించుకుని, ఉభయ పక్షాలు పరస్పర అంగీకారంతో కేసులను ముగించుకోవడానికి ఈ జాతీయ లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదిక అని ఆయన గుర్తు చేశారు.

# కొత్త చట్టాలపై అవగాహన

**బండిఆత్మకూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 3:**



కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ సదస్సులను నిర్వహిస్తూవుంది. ఈ క్రమంలో మంగళవారం బండిఆత్మకూరులో ఎస్ ఐ జగన్ మోహన్ అవగాహన సదస్సును నిర్వహించారు. 2024 జులై 1నుండి భారతీయ న్యాయ సంహిత అమలు లోకి వచ్చిందని ప్రజలకు వివరించారు. భారతీయ న్యాయ సంహిత అనేది భారతదేశ చట్టానన్ని ఆధునీకరిస్తూ పౌరులకు మెరుగయిన, వేగవంతమైన న్యాయం అందించాల్లన్నదే దీని యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. 2024 కంటే ముందు ఇండియన్ పీనల్ కొడ్ లో 511 సెక్షన్లు ఉండేవని, భారతీయ న్యాయ సంహిత అమలులోకి వచ్చిన తరువాత వాటిని 358 వరకు కుదించారని ఎస్ ఐ ప్రజలకు వివరించారు. సమాజంలో సహజంగా జరుగుతున్న వాటికే ప్రాధాన్యత కల్పించి, మిగతా చట్టాలను తొలగించడం జరిగిందని అన్నారు.అనంతరం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, చీటింగ్ సంఘటనలను గురించి ప్రజలకు వివరించారు.

పల్లె వెలుగు

బుధవారం 04-02-2026

## భారత్ , అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరటం పై ఎంపీ హర్షం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



భారత్ , అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరటం పై ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీ లో ఉన్న అయన, ఒక ప్రకటన ద్వారా ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడంలో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రదర్శించిన దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, నిబద్ధతకు కృతజ్ఞతలు తెలిపారు...ఈ ఒప్పందం భారత్ అమెరికా ఆర్థిక భాగస్వామ్యంలో కొత్త యుగానికి నాంది పలుకుతుందన్నారు..ట్రంప్ భారతీయ వస్తువులపై సుంకాలను ఏకంగా 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం దేశ ఆర్థిక రంగానికి శుభపరిణామం అన్నారు. ఈ ఒప్పందం ద్వారా దేశ జీడీపీ వృద్ధి రేటు పుంజుకోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల నుంచి ఎగుమతులకు భారీ ఊతం లభిస్తుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంటి, నీటి పన్నులు చెల్లించండి

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రజలందరూ ఇంటి, నీటి పన్నులు చెల్లించాలని డిప్యూటీ ఎంపీడీవో , ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి భార్గవి లత పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఇంటి, నీటి పన్ను చెల్లించి, గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి 12 వరకు సాయంత్రం 4నుంచి 7 వరకు పెద్దమ్మ అరుగు వద్ద సిబ్బంది పన్నులు కట్టించుకోవడానికి అందుబాటులో ఉంటారన్నారు. పన్నులు కట్టని వారు ప్రతి ఒక్కరు కట్టవలసిందిగా కోరారు. వందశాతం పన్ను వసూలు చేసే విధంగా, కృషి చేస్తున్నామని తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి ట్రాన్స్‌జెండర్ రూ. లక్ష విరాళం



**హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 03**

మండల పరిధిలోని గజ్జహల్లిలో పునర్నిర్మాణం చేస్తున్న శ్రీ దేవమ్మ దేవి ఆలయానికి అదే గ్రామానికి చెందిన ట్రాన్స్‌జెండర్ ప్రకాష్ లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. మంగళవారం ఆలయం మన కమిటీ సభ్యులకు 50 వేల రూపాయలు అందజేశారు. గతంలో 50 వేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ సభ్యులు తెలిపారు.సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రకాష్ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, తన కష్టార్జితం నుండి లక్ష రూపాయలను విరాళంగా ఇవ్వడం ఎంతో అభినందనీయం. వారి సేవా దృక్పథం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది అని కొనియాడారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలి రండి

తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే.

కర్నూలు జిల్లా నూతన అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణ.

**ఆదోని (పల్లె వెలుగు):**



05.02.2026న (గురువారం) ఉదయం 10 గంటలకు నగరంలోని ఎం.ఆర్.సి కన్వెన్షన్ (సుంకేసుల రోడ్) నందు కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో పాటు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం, సమావేశం జరుగుతుంది. ఈ కార్యక్రమమునకు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన గౌరవనీయులైన మంత్రివర్యులు టీజీ భరత్, ఎన్.ఎం.డి.ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గౌరవనీయులు నిమ్మల రామానాయుడు, మంత్రివర్యులు శ్రీమతి సవిత తెలుగుదేశం పార్టీ జోన్ 5 ఇంచార్జ్, యం.యల్.సి గౌరవనీయులు బీద రవిచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.ఈ కార్యక్రమమునకు కర్నూలు జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు,శాసనమండలి సభ్యులు, రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా స్థాయి చైర్మన్లు మరియు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరుకానున్నారు.ఈ కార్యక్రమానికి మీరు మీ అనుచరులతో హాజరై విజయవంతం చేయవలసినదిగా మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నాను.

# శ్రీ ఎల్లమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు







**కోసిగి, ఫిబ్రవరి -03 (పల్లెవెలుగు):**

ఫిబ్రవరి 7వ తేదీ జరగబోయే కోసిగి ఎల్లమ్మ జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలకు సంబంధించిన అధికారులతో సమన్వయం చేశారు. మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు వారి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి కోసిగి లో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్, తాగునీరు, వైద్య సౌకర్యాలు, భద్రత, రహదారులు అన్ని శాఖల అధికారులకు తగిన సూచనలు ఇచ్చి జాతర సమస్యలేమి లేకుండా సజావుగా జరగాలని తెలియజేశారు. భక్తుల సౌకర్యమే లక్ష్యంగా ఉన్నామని మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రూప్2లో ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాధించిన సానియాకు ఘన సన్మానం







**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 3, పల్లె వెలుగు**

ప్రతిభ అనేది ఒకరి సొత్తు కాదని కష్టపడి చదివితే విజయం వరిస్తుందని ఆళ్లగడ్డ మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, అపుస్మ అధ్యక్షులు టీ అమీర్ బాషా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు గంగన్న లు తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీ శారదా శిల్పకళా మందిరం ఆవరణలో గ్రూప్ 2 పరీక్షలో సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన సానియా ను ప్రముఖ శిల్పి, కాళికామాత ఆలయ చైర్మెన్ దురుగడ్డ రవీంద్రాచారి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి శిల్పకళా మందిరం యజమాని ఎస్ కే భాష కుమార్తె సానియా గ్రూప్2 లో విజయం సాధించడంతో తమకుమార్తె సాధించినంత ఉత్సాహంతో ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్రాచారి ఆమెకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించడం ఆదర్శనీయం అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ప్రతిఒక్క మహిళా మంచి విద్యను అభ్యసించి ఉద్యోగం సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళికామాత ఆలయ చైర్మన్ దురుగడ్డ రవీంద్ర చారి, ఆలయ మహిళా కమిటీ నాయకురాలు, శిల్ప కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నేతలు దుష్ప్రచారం మానుకోండి

-శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న కూటమినేతలు.

-రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.





**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వై. సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆదోని నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వై. జయ మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఆదోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ కలిసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అబద్ధపు ప్రచారం విషయమై వివరించడం జరిగింది.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జయ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. ఈ అంశంపై దర్యాప్తు సంస్థలు కోర్టుకు సమర్పించిన చార్జ్‌షీట్‌లో జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టంగా నిర్ధారణ అయినప్పటికీ, కూటమి నేతలు హిందువుల మనోభావాలను తీవ్రంగా కించపరిచేలా వ్యవహరించడం అత్యంత బాధాకరమని అన్నారు. వాస్తవాలు వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా, దిక్కుతోచని స్థితిలో ఉన్న కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తూ, ఆ ఫ్లెక్సీలపై గౌరవనీయులైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫోటోతో పాటు మాజీ టీటీడీ ఛైర్మన్లు డా. వై.వి. సుబ్బారెడ్డి, ఎంపీ భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలను ఉంచి ఇంకా తప్పుడు ఆరోపణలు చేస్తూనే ఉన్నారని విమర్శించారు.కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని దేవాలయాలలో పూజలు చేసి దేవుని ప్రార్థించినా, వారి మనస్సుల్లో ఎలాంటి మార్పు రాకపోగా, మరింత నీచమైన ఆలోచనలతో ముందుకు సాగుతూ అంబటి రాంబాబు, భూమన కరుణాకర్ రెడ్డి, శ్రీమతి విడదల రజిని, బ్రహ్మనాయుడు పై దాడులకు పాల్పడుతూ, ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.ఈ పరిస్థితుల్లో అబద్ధపు ప్రచారానికి పాల్పడిన కూటమి నేతలపై, అలాగే అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# ఇందిరానగర్ లో కరెంట్ స్తంభాల మరమ్మత్తులు

-ఎమ్మెల్యే పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపిన ఇంద్రానగర్ వాసులు.

టీడీపీ జిల్లా అధ్యక్షులు గుడిసె అది కృష్ణమ్మ సహకారంతో.

**ఆదోని (పల్లె వెలుగు):**





ఆదోని పట్టణంలోని ఇంద్రానగర్ నందు ఈరోజు ఇందిరా నగర్ లో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఆది గుడిసె కృష్ణమ్మ ఆదేశాల మేరకు ఈరోజు ఇందిరానగర్ లో కరెంటు డ్యామేజ్ పోల్స్ ఇబ్బందిగా ఉన్న ఏరియాలో ఈరోజు కొత్తగా దాదాపు 25 పోల్స్ మంజూరు అయింది కావున ఇందిరానగర్ ప్రజల ఆదోని ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడి శాత కృష్ణమ్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కరెంటు పోల్స్ ఇబ్బందులు లేదు ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి వడ్డెమన్ గోపాల్ టిడిపి మాజీ కౌన్సిలర్ మారుతి టీడీపీ నాయకుడు వీరేష్ దేవేంద్ర రవి పాల్గొడం జరిగింది.

# ప్రజల కష్టాల్లో అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి









-ఆదోనిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ

**ఆదోని (పల్లె వెలుగు):**

ప్రజల బాధను తన బాధగా భావించే ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోందనడానికి నిదర్శనంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ కార్యక్రమం ఆదోని నియోజకవర్గంలో జరిగింది. ఆదోని శాసనసభ్యులు పార్థసారధి తమ క్యాంపు కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు రూ.14,45,291/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ చేశారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఒక ఆశాకిరణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ, "ప్రజల కష్ట సమయంలో ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలవడమే నిజమైన పాలన. పేదలకు వైద్యం అందక ప్రాణాలు కోల్పోకూడదన్న ఉద్దేశంతో సీఎం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరంతరం సహాయం అందిస్తున్నారు. ఆదోని నియోజకవర్గ ప్రజలకు ఈ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హుడికి న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో కూడా ఆదోని ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన











-ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి

-ప్రభుత్వ శాఖల సమన్వయంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

-భక్తులు ఇతరులకు ఆటంకం లేకుండా పోలీసు వారి సూచనలను పాటిస్తూ తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి

**పల్లె వెలుగు శ్రీశైలం...**

నంద్యాల జిల్లా శ్రీశైలం నందు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ గారు పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు సంబంధిత పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది .అనంతరం శ్రీశైలం నందు భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా తీసుకునే చర్యలలో భాగంగా శ్రీశైలం నందు గల పార్కింగ్ ప్రదేశాలను అనగా రింగ్ రోడ్డు వద్ద గల పార్కింగ్ ప్రదేశాలను,బస్టాండ్, సాక్షి గణపతి, హటకేశ్వరం ,సుండిపెంట గ్రామం నందు లింగాల గట్టు మొదలగుప్రదేశాలలో స్వయంగా పర్యటించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, మరియు లింగాలగట్టు స్నానఘాట్ లను కూడా పరిశీలించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం విచ్చేయు భక్తులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం లేకుండా పార్కింగ్ చేసుకోవాలని,రోడ్డుకు ఇరువైపులా ఎట్టి పరిస్థితుల్లో పార్కింగ్ చేయరాదని విజ్ఞప్తి చేశారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లను సమీక్షించిన దేవదాయ కమిషనర్

**పల్లె వెలుగు శ్రీశైలం....**





శ్రీశైల దేవస్థానం దేవస్థానం అన్ని విభాగాల యూనిట్ అధికారులు,సిబ్బంది అందరు కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వహించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని దేవదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ అన్నారు. ఫిబ్రవరి 8వ తేదీనుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే ప్రతి భక్తుడు కూడా పూర్తి సంతృప్తితో తిరిగివెళ్ళే విధంగా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు.ఫిబ్రవరి 2వ తేదీన రాత్రి శ్రీభ్రమరాంబా అతిథిగృహంలో దేవస్థాన యూనిట్ అధికారుల మరియు పర్యవేక్షకులతో కమిషనరు వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.సమావేశంలో ముందుగా కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు విభాగాలవారిగా చేపట్టిన ఆయా ఉత్సవాల ఏర్పాట్లను కమిషనరు వారికి వివరించారు.ఈ సందర్భంగా కమిషనరు వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు జిల్లా యంత్రాంగం వారి సహాయ సహకారాలతో ఆయా ఏర్పాట్లన్నింటిని పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే రూపొందించుకున్న ప్రణాళికలను అనుసరించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు.ఈ సంవత్సరం భక్తులరద్దీ అధికంగా ఉండేఅవకాశం ఉందన్నారు.ముఖ్యంగా క్యూలైన్స్నీ కూడా దృఢంగా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్యూలైన్లలోని అన్నిచోట్ల కూడా అత్యవసర ద్వారాలు ఉండాలన్నారు. అత్యవసరద్వారాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా వాటికి ప్రత్యేకంగా ఎర్రటి రంగును వేయాలన్నారు.భక్తులు ఇబ్బంది పడకుండా వుండేందుకకు దేవస్థాన ప్రసార వ్యవస్థ ద్వార ఎప్పటికప్పుడు మైకు ద్వారా సమాచారాన్ని తెలియజేస్తుండాలన్నారు. ఈ సమాచారాన్ని తెలుగుతో పాటు కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషలలో కూడా ఉండాలన్నారు. భక్తుల సహాయార్థం ఏర్పాటు చేసే సహాయ కేంద్రాలలో ఉన్న స్వచ్ఛందసేవకులు భక్తులు అడిగే సమాచారాన్ని వివరంగా తెలియజేసేవిధంగా సంబంధిత సిబ్బంది పర్యవేక్షిస్తుండాలన్నారు. భక్తులకు సమాచారం తెలిసేవిధంగా అవసరమైన మేరకు సూచికబోర్డుల ఏర్పాటు ఉండాలన్నారు. ఈ బోర్డులలో తెలుగుతో పాటు కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాలలో కూడా ఉండాన్నారు.బ్రహ్మోత్సవాలలో భక్తులు ఉచితంగా శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శంన టికెట్లు పొందేందుకు వీలుగా వాటిని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా లడ్డు ప్రసాదం టికెట్లను కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలన్నారు క్యూలైన్ల నిర్వహణ, క్యూలైన్లలోని భక్తులకు అల్పాహారం, మంచినీటి అందజేత, అన్నప్రసాద వితరణ మొదలైన విధులకు శివసేవకుల సేవలను విరివిగా వినియోగించుకోవాలన్నారు.క్షేత్రంలో మంచినీటిసరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా శౌచాలయాల శు భ్రతపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. శౌచాలయాల శుభ్రత పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా పర్యవేక్షకస్థాయి అధికారిని ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ అన్ని రకాల వర్గాలకు అనుకూలమైన బడ్జెట్

-బేతంచెర్ల బీజేపీ



**బేతంచెర్ల పల్లె వెలుగు( ఫిబ్రవరి 3):--**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని బేతంచెర్ల భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. బేతంచెర్ల పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మండలాధ్యక్షుడు దాదకల్ ఆంజనేయులు, టౌన్ అధ్యక్షుడు అశ్వర్థ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అమరావతి నిర్మాణానికి రూ.1500 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.3300 కోట్లు కేటాయించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం గట్టి మద్దతు ఇస్తోందని అన్నారు. బీజేపీ నాయకుడు ఉపేంద్ర మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అనుసంధానిస్తూ రెండు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అనుమతి ఇవ్వడం, ఆదాయ పన్ను స్లాబ్ రేట్లు తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు ఊరట కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ అడ్వకేట్ నందిపల్లె నారాయణ, ప్రధాన కార్యదర్శులు రవిశంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు కోట్ల హరికృష్ణ, కార్యదర్శి ఎం.ఎన్. రాజు, ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణ, యువ నాయకులు మోహన్ రావు, అరుణ్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం

-వార్డు సభ్యులు-మద్రాసు శివ యాదవ్



**వెల్దండ ఫిబ్రవరి 03 ప్రతినిధి /రాము పకాడి(పల్లె వెలుగు దినపత్రిక):**

సాటి మనిషికి ఆపద వస్తే కష్టకాలంలో సహాయం చేయడానికి యువ ప్రజాప్రతినిధులు ముందుంటున్నారు. మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న వెంకట్ రామ్ మాతృమూర్తి బిచ్చ్యాని అనారోగ్యంతో మంగళవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న చెదురుపల్లి గ్రామ వార్డు సభ్యులు మద్రాస్ శివా యాదవ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 2 వేల రూపాయలు అందజేశారు. మృతురాలి కుటుంబాన్ని అధైర్య పడకుండా ఉండాలని, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు తగుళ్ల రాజు యాదవ్, కమ్మగోని మహేష్ గౌడ్, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో హెచ్ఈసి గ్రూప్ ఏర్పాటు చేయాలి



**వెల్దండ ఫిబ్రవరి 03 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ ఇ సి గ్రూప్ ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ గోపాలరావుకి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సంతోష్ నాయక్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ ఇ సి విద్యార్థులు వినూత్న కెరియర్ కు అవకాశం ఉందని, హిస్టరీ, సివిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులు చదివిన విద్యార్థులు.. సివిల్స్ మొదలుకొని గ్రూప్స్ వరకు అనేక పోటీ పరీక్షల్లో రాణించే అవకాశం ఉంటుందని, దీంతోపాటు పాటు లా, సోషల్ వర్క్, టీచింగ్ కెరీర్ వంటి చక్కటి మార్గాలను విద్యార్థులు అంది పుచ్చుకుంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని దళిత, బహుజన, ఆదివాసి, గిరిజన విద్యార్థుల భవిష్యత్తు లో పెట్టుకొని హెచ్ ఇ సి గ్రూప్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రమేష్ యాదవ్, కార్తీక్ నాయక్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
బుధవారం 04-02-2026

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

**సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

వెల్దండ ఫిబ్రవరి 03 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):



వెల్దండ మండల కేంద్రానికి చెందిన సింగరాజు నారమ్మ (80) అనారోగ్యంతో సోమవారం రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు అందజేశారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని, అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల పుల్లయ్య, ఎండి హామీద్, ఎండి రషీద్, వార్డు సభ్యులు మారేపల్లి శ్రీను, ఇట్లా సుధాకర్, గంటల రామకృష్ణ, మట్ట సత్యం గౌడ్, పిల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి జోగన్న ఆర్థిక చేయూత

**-బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు జోగయ్య**



వెల్దండ ఫిబ్రవరి 03 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):

వెల్దండ మండల కేంద్రానికి చెందిన సింగరాజు నారమ్మ (80) అనారోగ్యంతో సోమవారం రాత్రి మరణించడం జరిగింది. హే అని తెలుసుకున్న కానుగుల జోగయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ధైర్య పడకూడదు అండగా ఉంటామని, మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ చలిచీమల నిరంజన్, మాజీ ఎంపీటీసి లింగం, వార్డు సభ్యులు సిరిసినగండ్ల శేఖర్, రేవల్లి రాజు, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం

**-వైఎస్ఆర్సిపి యువ నాయకులు జయమనోజ్ రెడ్డి.**





ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని పెద్ద హరివాణంకు చెందిన వైసీపీ యువజన విభాగం చెందిన కురువ కరియప్పను యువ నాయకుడు మనోజ్ రెడ్డి పరామర్శించారు. రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురై స్థానిక ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని విషయం తెలుసుకొని మంగళవారం పరామర్శించారు. డాక్టర్లను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆర్థికంగా తోడుంటామని కుటుంబానికి భరోసానిచ్చారు.

## జిల్లా కలెక్టర్‌కు అధికారిక పత్రాలు చూపించి న్యాయం కోరిన బాధితురాలు ముక్కరమ్మ

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 3



ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన బాధితురాలు ముక్కరమ్మ, ప్రభుత్వం పట్టా ద్వారా తనకు చట్టబద్ధంగా కేటాయించిన రెండు సెంట్ల నివాస స్థలానికి సంబంధించిన అధికారిక పత్రాలను జిల్లా కలెక్టర్ కి చూపిస్తూ న్యాయం కోరారు.తనకు కేటాయించిన స్థలానికి సంబంధించి తాసిల్దార్ కార్యాలయం జారీ చేసిన జెన్యూన్ సర్టిఫికేట్ను, అలాగే అదే స్థలం ముక్కరమ్మకే ప్రభుత్వం కేటాయించిందని సీఐ కి పంపిన అధికారిక ఎండార్స్మెంట్ నివేదిక నకలును కలెక్టర్ కి సమర్పించి, అక్రమ కబ్జాదారుల ఆగడాలను అరికట్టాలని ఆమె విన్నపించారు.బిఅన్ని అధికారిక పత్రాలు, రెవెన్యూ రికార్డులు తనకే అనుకూలంగా ఉన్నప్పటికీ నేటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం కేటాయించిన తన స్థలాన్ని తిరిగి ఇప్పించి భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ ని వినయపూర్వకంగా వేడుకున్నారు.

# పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారించడంలో కుటుంబ ప్రభుత్వం విఫలం





**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాసిం వలి**

**వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ,గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మించడంలో కూటమి ప్రభుత్వం,విఫలం**

**ప్రాజెక్టుల అంశంపై ఎమ్మిగనూరు పర్యటనలో ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు స్పందించాలి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 3

పశ్చిమ ప్రాంతంలో వలసలు రోజు రోజుకి ఎక్కువైనప్పటికీ, కూటమి ప్రభుత్వం వలసల నివారణలో పూర్తిగా విస్మరించిందని, ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసిం వలి మంగళవారం స్థానిక ఒక ప్రైవేట్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల, ప్రాజెక్టుల రూపకల్పనలో పూర్తిగా విఫలం చెందిందని, టిడికో ఇల్లు పేదలకు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, నియోజకవర్గంలోని చాలా గ్రామాలలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని, ఎమ్మిగనూరు-గూడూరు ప్రధాన రహదారి అద్వానంగా ఉన్న పట్టించుకోవడంలేదని , ఎల్ఎల్సీ కల్వకు మార్చి వరకు నీటిని విడుదల చేయాలని, పట్టణంలోని రహదారులు శిథిలా వ్యవస్థగా మారాయని వాటికి కొత్త రోడ్లు వేయాలని, టెక్స్టైల్ నిర్మాణం పూర్తి చేసి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరులో భాగంగా నియోజకవర్గ పశ్చిమ ప్రాంతం అభివృద్ధికై అధిక మొత్తంలో నిధులు విడుదల చేయాలని , పశ్చిమ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందని , రైతులకు సబ్సిడీ రుణాలు, సబ్సిడీ డబ్బులు అందించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేష్ యాదవ్, నాగలదిన్నె షబ్బీర్, నరసప్ప, గోనెగండ్ల కాసిం, పెద్ద మరి వీడు ముస్తఫా,రఫీక్, అబ్దుల్ రహమాన్, శేషాద్రి,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించిన గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి






పల్లె వెలుగు దినపత్రిక

గడివేముల భద్రత శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా మరియు కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి గారు గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పెసరవాయి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఫ్యాక్షన్ పికెట్లు మరియు కదలికలను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామ కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించి కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలు మరియు పిల్లలపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, ఆన్లైన్ మోసాలు, శాంతిభద్రతల సమస్యలు, పౌర వివాదాలు,బాల్య వివాహాలు, ప్రజలకు వాటిపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. గ్రామంలో కొత్త వ్యక్తులు రాజకీయ సమస్యలుంటే పోలీస్ ఆధ్వర్యంలో వారి ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించవలెను. గ్రామ రాజకీయాలకు దూరం నుండి వారి కుటుంబ భవిష్యత్తును గురించి సత్ప్రవర్తతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# కలుగొట్ల గ్రామంలో కొండమ్మ వాగు చెరువును సందర్శించిన -ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి






**-రాయలసీమ లో నీటి కొరత లేదని క్షేత్రస్థాయిలో వాస్తవాలు వెల్లడించిన**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 3

ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామ పరిధిలోని కొండమ్మ వాగు చెరువును ఎమ్మెల్యే . డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చెరువులో నీటి లభ్యత, సాగునీటి వినియోగం, సాగు కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో నీటి కొరత ఉందని వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదే తప్ప వాస్తవాలకు దూరమని స్పష్టం చేశారు ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఉన్న కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు, లిఫ్ట్ సాగునీటి వ్యవస్థల ద్వారా రైతులకు సరిపడా సాగునీరు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వెంటనే పునఃప్రారంభించాల్సిందే అన్న వైసీపీ వాదన, ఇప్పటికే పనిచేస్తున్న పలు సాగునీటి ప్రాజెక్టులను విస్మరించడం తప్ప మరొకటి కాదన్నారు. గత వైసీపీ పాలనలో సాగునీటి పనులను నిలిపివేసి, తరువాత రాజకీయ లాభాల కోసం ఆందోళనలు చేశారని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ, లిరూ. 12,441 కోట్ల విలువైన సాగునీటి పనులను అమలు చేసి, పునరుద్ధరించి, రైతులకు నీటి భరోసా కల్పించిందని తెలిపారు. ఇది నినాదాల రాజకీయమా లేక క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న నీటిమట్టాలు, సాగు భూములా అన్నది ప్రజలే గమనిస్తున్నారని అన్నారు. ఇది మాటల పోరాటం కాదుడ ఇది కనిపిస్తున్న నీరు, సాగుతున్న పొలాలు, రైతుల నమ్మకం వర్సెస్ రాజకీయంగా సృష్టించిన కల్పిత సంక్షోభం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ మాజీ మార్కెట్ యార్డ్ దేశాయ్ మాధవ స్వామి, ఈరన్న గౌడ్ , బందే నవాజ్, గోపాల్ , రామన్న గౌడ్ ,రైతులు, కూటమి నేతలు, స్థానిక టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



# వేతనాలు పెంచాలి..అంగన్వాడీ ఉద్యోగులు వాల్మీకి సర్కిల్ లో ఆందోళన కార్యక్రమం






**కోసిగి, ఫిబ్రవరి 3 (పల్లెవెలుగు):**
ఐసిడిఎస్ స్కీం నిర్వహణకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని కోరుతూ కోసిగి మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగులు వాల్మీకి సర్కిల్ లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు రాముడు వీరేష్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని బడ్జెట్లో ఐసిడిఎస్ నిర్వహణకు సరిపోవు నిధులు ప్రభుత్వం కేటాయించలేదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ విధానం వల్ల గర్భిణీ స్త్రీలు పిల్లలు పౌష్టిక ఆహారానికి దూరమవుతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ స్కీములో పనిచేసే ఉద్యోగులకు వేతనాలు పెంపు కొరకు బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనంలో నిర్వహిస్తూ ప్రభుత్వం ఇచ్చే అద్దె సరిపోక అంగన్వాడి ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాల పెంపుకు బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించాలని స్కీం నిర్వహణకు తగినన్ని నిధులు కేటాయించాలని అంగన్వాడీ ఉద్యోగులకు యాప్ల అన్ని రద్దుచేసి పని భారం తగ్గించాలని ఐసిడి ఎస్ ను బలోపేతం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు యప్. సిబారాణి, లుసమ్మ, పద్మ, మద్దమ్మ, వరలక్ష్మి, నాగవేణి, నాగలక్ష్మి, దేవి, శశిరేఖ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం 82వ ఎపిసోడ్ విజయవంతం

- -సమగ్రప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన
- -నానో యూరియా వినియోగం, యాసంగి వరి తెగుళ్ల నియంత్రణపై చర్చ
- -సీజన్‌వారీ కార్యక్రమాలు విస్తరించాలన్న మంత్రి ఆదేశాలు




**పల్లె వెలుగు ఫిబ్రవరి 3**
రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం 82వ ఎపిసోడ్ మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లైవ్ ప్రసార రూపంలో నిర్వహించిన ఈ ఎపిసోడ్‌కు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సమగ్ర వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయ విధానాలు, నానో యూరియా వినియోగం మరియు దాని ప్రయోజనాలు, యాసంగి వరి పంటలో పురుగులుతెగుళ్ల సమగ్ర యాజమాన్యం వంటి కీలక అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక సాగు పద్ధతులతో పాటు ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచుకునే మార్గాలను నిపుణులు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ ప్రాంతాల్లో ఎదురవుతున్న సాగు సమస్యలను నేరుగా వెల్లడించారు. వాటికి సంబంధించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచనలు చేస్తూ, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని సీజన్‌వారీగా మరింత విస్తరించాలని, ఎక్కువ మంది రైతులు పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బి. గోపితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతులకు ఉపయోగకరమైన సమాచారం నిరంతరం అందించడమే రైతు నేస్తం కార్యక్రమ లక్ష్యమని అధికారులు తెలిపారు.

# హార్వర్డ్ కెనెడీ స్కూల్ ప్రోగ్రామ్ పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు

- -ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ కోర్సు పూర్తి
- -ముఖ్యమంత్రి నివాసంలో మంత్రివర్గ సహచరుల భేటీ
- -పాలనలో అంతర్జాతీయ అనుభవాల వినియోగంపై ప్రశంసలు



**పల్లె వెలుగు ఫిబ్రవరి 3**
ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీకు చెందిన కెనెడీ స్కూల్లో 'లీడర్‌షిప్ ఇన్ ది 21వ శతాబ్దం' ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఎ. రేవంత్ రెడ్డికి మంత్రివర్గ సహచరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణా రావు, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు సీఎం గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి గారిని కలిసి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి నాయకత్వ శిక్షణను పూర్తి చేయడం రాష్ట్ర పాలనకు మరింత దిశానిర్దేశం చేస్తుందని వారు పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి పాలన అనుభవాలు, ఆధునిక నాయకత్వ విధానాలు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల్లో ప్రతిఫలిస్తాయని అభినందన సభలో నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో నవీన ఆలోచనలను అమలు చేస్తూ తెలంగాణను ముందంజలో నిలపాలన్న సంకల్పాన్ని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# తిడితే మళ్లీ దాడి చేస్తాం -గల్లా మాధవి

**పల్లె వెలుగు ఫిబ్రవరి 3**
చంద్రబాబు కుటుంబ సభ్యులను తిడితే వైసిపి నాయకులపై మళ్లీ దాడులు చేస్తామని ఎమ్మెల్యే గల్లా మాధవి హెచ్చరించారు. గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ.. అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు, అనంతర పరిణామాలపై ఆమె స్పందించారు. సిఎం చంద్రబాబు నాయుడును దూషించి, ఆ తరువాత "నేను అనలేదు, స్పర్ ఆఫ్ ద మూమెంట్‌లో వచ్చాయి" అంటూ అంబటి మాట మార్చడం హాస్యాస్పదమన్నారు. తాను టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టానని చెబుతున్నారని, ఇందుకు ఆధారాలు ఉంటే చూపాలని డిమాండ్ చేశారు. మహిళలపై దాడి గురించి మాట్లాడుతున్న అంబటి కుమార్తె.. టిడిపి మహిళా కార్యకర్తపై అంబటి కార్యాలయం వద్ద దాడి జరిగినప్పుడు తండ్రిని ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. పవన్ కల్యాణ్ గురించి అంబటి రాంబాబు అవమానకరంగా మాట్లాడినప్పుడు కులం గుర్తుకు రాలేదా? ఇప్పుడు మాత్రం కులాన్ని ఎందుకు వాడుకుంటున్నారు? అని ప్రశ్నించారు. ఒకవైపు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, మరోవైపు బాధితులమని నటించడం వైసిపికి అలవాటేనని విమర్శించారు.



## ప్రజా దర్బార్ లో వచ్చిన అర్జీలను తాసిల్దార్ కు అందజేత



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 3 (పల్లె వెలుగు)**
పోరుమామిళ్ల మండలంలో ఇటీవల బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను రితేష్ రెడ్డి పి ఏ బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి రంగసముద్రం పంచాయతీ ఎంపిటిసి కల్వకూరి రమణ మంగళవారం ఆయన లేఖతో కలిపి వచ్చిన అర్జీలను తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు.

## జనత వారధి ప్రోగ్రాం లో కన్వీనర్లతో వి సి కార్యక్రమం

**రాష్ట్ర అధ్యక్షులు పివీన్ మాధవ్ తో జిల్లా కన్వీనర్ దేశాయ్ గురురాజ్**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 3**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ అధ్వర్యంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అద్యక్షులు మరియు జనతా వారధి ప్రోగ్రామ్ రాష్ట్ర ఇంఛార్జి శ్రీ గొపి శ్రీనివాస్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారిగా జనతా వారధి ప్రొగ్రామ్ కన్వీనర్లతో ఎజ సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగా కర్నూలు జిల్లా జనతా వారధి కో కన్వినర్ గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లలో ముక్యంగా రైతుల సమస్యలు మరియు ఇతర ప్రజాసమస్యలు అలాగే పెండింగు లో ఉన్న పాత సమస్యలు చాలా ఉన్నాయి. ఈ సమస్యలను మండల స్థాయిలో అధికారుల దృష్టికి మన బిజెపి పార్టీ సమక్షంలొ తీసుకెళ్లి త్వరిత గతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రంలో జిల్లాల వారిగా అద్యక్షులు మరియు కన్వీనర్లు పాల్గొన్నారు.




## ఫిబ్రవరి 5 చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం కి శ్రీకారం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 3**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాయలసీమకు జరిగిన ఘోర అన్యాయానికి నిరసనగా ఫిబ్రవరి 5న నిర్వహించనున్న "ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్సీపీ పార్టీ శ్రేణుల మధ్య పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త కె ఎర్రకోట రాజీవ్ మాట్లాడుతూ రాయలసీమ జీవనాధారమైన లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టగా, దానికి తలూపి, మౌన సహకారం అందిస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం.రాయలసీమ ప్రజలను మరోసారి మోసం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల హక్కుల కోసం నిలబడి పోరాడాల్సిన ప్రభుత్వం. పక్క రాష్ట్రాల ప్రయోజనాలకు వంగిపోవడం. రాయలసీమపై చేసిన ఘోర ద్రోహమని ధ్వజమెత్తారు. నీటి కోసం, హక్కుల కోసం, రాయలసీమ ఆత్మగౌరవం కోసం.వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో ఛలో పోతిరెడ్డిపాడు" ఉద్యమం ఉద్ధృతంగా సాగుతుందని నేతలు స్పష్టం చేశారు ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుట్టా రంగయ్య,ముస్లిం మైనార్టీ నాయకు రియాజ్ అహమ్మద్,కడిమెట్ల నాగభూషణం రెడ్డి,జిల్లా మేధావుల ఫారం కార్యవర్గ సభ్యులు అగ్రహారం నాగిరెడ్డి,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటాపురం బజారి,ఎమ్మిగనూరు మండల ఉపాధ్యక్షులు కందనాతి వేణుగోపాల్ రెడ్డి,మాజీ కో-ఆపరేటివ్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్,జోహ్లాపురం రంగారెడ్డి,33 వార్డు ఇంచార్జ్ వడ్డే వీరిష్,నందవరం మండల యువజన విభాగ అధ్యక్షులు సూర్యప్రకాశ్ రెడ్డి,అబుల్,వెంకటేష్, జాన హరికృష్ణ,వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 12న దేశ వ్యాప్త సమ్మెలోకి ఆశా వర్కర్లు



పల్లె వెలుగు ఫిబ్రవరి 3

లేబర్‌కోడ్‌ల రద్దు, వివిధ రంగాల కార్మికులు, స్కీమ్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 12న దేశావ్యాప్త కార్మిక సమ్మెలో తాము పాల్గొంటున్నట్లు ఆశా వర్కర్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం యూనియన్ నాయకులు మంగళవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వైద్యాధికారులకు నోటీసులిచ్చారు. ఇందులో భాగంగా గుంటూరులోని బృందావన్‌గార్డెన్స్, మారుతీనగర్, తుపాన్‌నగర్, పెదపలకలూరు, నల్లపాడు, ఎన్‌జిజిఒ కాలనీ, గుండారావుపేట, శ్రీనివాసరావుపేట, కెవిపి కాలనీ, లాంచెస్టర్ రోడ్, ఆనంద్‌పేట, ఎల్‌బి నగర్, బిఆర్ స్టేడియం తదితర పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులకు సమ్మె నోటీసులు అందచేశారు. సమ్మెకు అధికారులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కన్వీనర్ బి.ముత్యాలరావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు లేబర్ కోడ్‌ల వల్ల రద్దు అవుతున్నాయన్నారు. ముఖ్యంగా 8 గంటల పనివిధానం, యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు వంటి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్పారు. కార్మికులకు తీవ్రమైన హానిచేస్తున్న లేబర్ కోడ్‌ల వల్ల మేలు జరుగుతుందని కేంద్రం అబద్ధాలు ప్రచారం చేస్తోందన్నారు. లేబర్ కోడ్‌లలో ఫిక్స్‌డ్‌టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి క్లాజులతో ఉపాధికి భద్రత లేకుండా పోతుందన్నారు. లేబర్ కోడ్‌లలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో 12 గంటలు పని చేయించుకోవచ్చని, రాత్రి పూట మహిళలతో పనులు చేయించుకోవచ్చని చట్టాల్లో మార్పులు చేసిందని విమర్శించారు. లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె రోజు నగరంలోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి వేలాది మందితో జరిగే కార్మిక ప్రదర్శనలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.నళినీకాంత్, ఎల్.అరుణ, షేక్ ఖాశీంషహీద్, టి.శ్రీనివాసరావు, షేక్ ఖాశీంవలి, ఎస్.కార్తీక్, ఆది నికల్సన్, పద్మ, కోటేశ్వరి, మున్ని, జరీనా పాల్గొన్నారు. ప్రజాశక్తి మాచర్ల : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఒప్పంద జీవోలను తక్షణమే విడుదల చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు డి.శివకుమారి డిమాండ్ చేశారు. ఈ మేరకు వెల్దుర్తి, శిరిగిరిపాడు, ఉప్పలపాడు పీహెచ్‌సీల్లో ఆశా వర్కర్లతో కలిసి వైద్యాధికారులకు మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు. శివకుమారి మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆశాలకు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, కొత్తగా ఆశా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జె.రమణ, సిల్వకుమారి, రెబ్బమ్మ, సామ్రాజ్యం, యల్లమందమ్మ, పద్మ పాల్గొన్నారు.

## మోహన్‌బాబు యూనివర్సిటీలో అక్రమాలు అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

పల్లె వెలుగు ఫిబ్రవరి 3

నిరసనలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ, వివిధ సంఘాల నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు : తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబియు) అక్రమాలపై ప్రశ్నించిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకుల్ని కిడ్నాప్ చేయటాన్ని నిరసిస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక లాడ్జి సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్‌బాబు చిత్రపటాన్ని దహనం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.సమీర్ మాట్లాడుతూ యూనివర్సిటీలో అధిక ఫీజులు తగ్గించాలని, చెల్లించిన అధిక ఫీజులు తిరిగి విద్యార్థులకు ఇవ్వాలని శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్‌లపై సినీ నటుడు మోహన్‌బాబు తన బౌన్సర్లతో దాడి చేయించి, వారిద్దర్నీ కిడ్నాప్ చేయించారన్నారు. అక్రమాలను ప్రశ్నించినందుకు దాడికి పాల్పడటమే కాకుండా కిడ్నాప్ చేయించటం అత్యంత హేయమన్నారు. ప్రభుత్వం ఒక వైపు ప్రైవేటు యూనివర్సిటీలలో ఫీజులు, సౌకర్యాల విషయంలో నియంత్రణ చేయలేకపోతోందని, మరోవైపు తప్పులను ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై దాడులకు పాల్పడినా, కిడ్నాప్ చేసినా కనీసం స్పందించట్లేదని విమర్శించారు. ప్రైవేటు యూనివర్సిటీలు అధిక ఫీజులతో విద్యార్థులను పీల్చిపిప్పి చేస్తున్నాయని, యాజమాన్యాల పట్ల ప్రభుత్వం మెతకవైఖరి అవలంభిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఎంబియులో విద్యార్థుల నుండి దాదాపు రూ.27 కోట్లు అదనపు ఫీజు వసూలు చేశారని, దానికి తక్షణమే విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని, అక్రమాలకు పాల్పడుతున్న వర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని, నాయకుల్ని కిడ్నాప్ చేయించిన మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్‌కు గురైన నాయకుల్ని విడిపించి, వారికి రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళణ ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణకాంత్, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిస్టీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, ఐద్వా నగర కార్యదర్శి కళ్యాణి, కె.అనురాధ పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.యశ్వంత్ అధ్యక్షత వహించగా, నగర కార్యదర్శి బి.సౌమ్య, అధ్యక్షులు కిరణ్, నాయకులు అభి, ఉన్నతి, స్వేచ్ఛ, సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు, ఖాసింషహీద్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ రైల్వే హబ్‌గా మారనుంది: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**-2026-27 బడ్జెట్ వికసిత్ భారత్2047 లక్ష్యంతో**

**-ఉచితాలపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న రాజకీయ పార్టీలు**

**-సింగరేణిపై బీఆర్ఎస్, కాంగ్రెస్ తీవ్ర విమర్శలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 03

హైదరాబాద్ దేశంలోనే కీలక రైల్వే హబ్‌గా రూపాంతరం చెందబోతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. నగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 202627 కేంద్ర బడ్జెట్ ఎన్నికల దృష్టితో కాకుండా 'వికసిత్ భారత్2047' దీర్ఘకాలిక లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించిందని స్పష్టం చేశారు. ప్రజలు ఆశించే సుస్థిర ప్రగతికి ఈ బడ్జెట్ బాటలు వేసిందన్నారు. బడ్జెట్ అంటే కేవలం ఉచిత పథకాల కోసమే అన్నట్లుగా కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి ఈ బడ్జెట్ మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధిపై దృష్టి పెట్టిందని తెలిపారు. గ్రామీణ, పట్టణాభివృద్ధికి సమతుల్య ప్రాధాన్యం ఇచ్చిన బడ్జెట్ ఇదని పేర్కొన్నారు. వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకం నిర్వీర్యమైందని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కిషన్ రెడ్డి ఖండించారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30 లక్షల ఇళ్లను కేటాయించామని, మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ.3.70 కోట్లు మంజూరు చేసిందని వివరించారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో తెలంగాణ మంత్రులు రెండు వర్గాలుగా



విడిపోయారని విమర్శించిన కిషన్ రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ దగాల వల్లే సింగరేణి సంస్థ భ్రష్టుపట్టిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అది కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంపదను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు.

# మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

**మున్సిపల్ ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు లీగల్ అవగాహన**

పల్లె వెలుగు ఫిబ్రవరి 3

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా నేపథ్యంలో మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికలను పూర్తి శాంతియుతంగా, స్వచ్ఛంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని డీజీపీ ఆదేశించారు. గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలని గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగార్స్ ను ముందస్తు బైండోవర్ చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్ రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలు, భద్రత పరమైన అంశాల గురించి, బందోబస్తు ఏర్పాట్లు గురించి, పోలింగ్ సామాగ్రి భద్రత, స్ట్రాంగ్ రూమ్ ల భద్రత, గత ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడ్డ వారిపై చర్యలు, ప్రలోబాల నివారణ, చెక్ పోస్ట్ లలో తనిఖీల గురించి ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు వివరించారు. మద్యం అమ్మకాలు పై నిఘా ఉంచి కేసులు నమోదు చేసినట్లు తెలిపినారు, నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహణకు అనుమతులు ఇవ్వడంలేదు అని, భానాసంచా, డీజే లపై నిషేదం ఉన్నదని తెలిపినారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడీ, డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సీఐలు వెంకటయ్య, రామారావు, ఎలక్షన్స్ సెల్ ఎస్ఐ లు రాంబాబు, అనిల్ రెడ్డి, పోలీస్ ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బహుళ ధృవ ప్రపంచంలో ఏకపక్ష దాడి చెల్లదు!

పల్లె వెలుగు ఫిబ్రవరి 3

ప్లేటో రిపబ్లిక్ నుంచి నేటి వరకూ రిపబ్లికనిజం సుదీర్ఘ ప్రస్థానం సాగించింది. ఫ్రెంచి విప్లవ క్రమంలో అది సుసంపన్నమై స్వేచ్ఛ, సమానత, సౌహార్ద్రత అనే నినాదాలు ఇచ్చింది. వీమర్ రిపబ్లిక్ పతనం, ముస్సోలినీ హిట్లర్‌ల కుత్సితపు ఫాసిజం పుట్టుకలతో ఆ ప్రయాణం తీవ్రమైన ఒత్తిళ్లకు గురైంది. ఫాసిజం ఓటమి, రీచ్ స్టాగ్‌పై ఎర్రజెండా ఎగరేయడంతో రిపబ్లికనిజం నూతన జీవం పోసుకుంది. ఆ విధంగా ఫాసిస్టు వ్యతిరేక పోరాట విజయం శిథిలాలపై ప్రపంచ శక్తుల బలాబలాల నూతన పొందిక జరిగింది. ఆ విధంగానే ప్రపంచం నానాజాతి సమితిని పునర్నిర్మించుకుని అందరి చేరికతో ఐక్యరాజ్యసమితిని ఏర్పాటు చేసుకుంది. ప్రచ్ఛన్న యుద్ధ దశలో ఆ ప్రస్థానం మలుపులు కుదుపులూ ఎదుర్కోలేదని కాదు. అయితే రిపబ్లికనిజం అనే భావన మాత్రం మరింతగా గుర్తింపబడి ఆమోదం పొందింది. దార్శనికతల్లో రూపాల్లో తేడాలున్నప్పటికీ ఒక చట్టబద్ధమైన క్రమాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నదే మూల సూత్రమైంది. అంతర్జాతీయ ఒప్పందాలు, సంప్రదాయాలు నిలదొక్కుకోవడం జరిగింది. అయితే ప్రచ్ఛన్న యుద్ధ పరిసమాప్తి, ప్రతిశక్తిగా వున్న సామ్యవాద శిబిరం లేకుండా పోవడం అదే సమయంలో సామ్రాజ్యవాద నేతృత్వంలోని ప్రపంచీకరణ విపరీతంగా పెరగడం వల్ల అంతర్జాతీయ వ్యవస్థలో ప్రధానమైన మార్పులకు ఆస్కారం కలిగింది. దేశాలకు తగినట్టు నయా ఉదారవాద ప్రభుత్వాలు వెలిశాయి. రిపబ్లికనిజంపై దాడి సహజంగానే ఈ నూతన మితవాద మొగ్గు వల్ల ప్రపంచ స్థాయిలో రిపబ్లికనిజం అనే భావన తీవ్రమైన ఒడుదుడుకులకు గురైంది. ప్రచ్ఛన్న యుద్ధ దశలో అదేపనిగా చెప్పుకున్న శాంతి వాగ్దాన ప్రయోజనం గప్‌చుప్‌గా భూస్థాపితం చేయబడింది. ఏకధృవ ప్రపంచం వైపుగా నడిచేందుకు దుందుడుకుగా అడుగులేయడం మొదలైంది. వెనిజులా అధ్యక్షుడు మదురోను అపహరించుకుపోవడం, ఆ దేశ చమురు సంపదలతో సహా దేశ సార్వభౌమత్వాన్ని గుప్పిట్లోకి తెచ్చుకోవాలనే ప్రయత్నంతో అది పరాకాష్టకు చేరింది. ఇప్పుడు కెనడా, గ్రీన్‌లాండ్ కోసం పాకులాటతో రిపబ్లికనిజం ఇచ్చిన ఉత్తేజంతో చట్టబద్ధమైన వ్యవస్థ ముగింపుకు వచ్చింది. దీన్నే కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ చిదిమివేతగా అభివర్ణించారు. అమెరికా చర్యలనూ తన వ్యక్తిగత దృష్టిలోని నైతిక భావననూ అడ్డుకోగల నిబంధన ఏదీ లేదని డోనాల్డ్ ట్రంప్ చెప్పేశాక ఇక ఊహించవలసిన అవసరమేమీ లేకుండా పోయింది. ఇలాంటి ప్రపంచ పరిస్థితులలో భారత దేశంలో రిపబ్లికనిజం కూడా తీవ్రమైన ఒత్తిడికి గురికావడం పెద్దగా ఊహించలేని విషయమేమీ కాదు. భారత దేశంలో రిపబ్లినిజం ప్రధానంగా దేశ స్వాతంత్ర్యం కోసం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట క్రమంలో పదునెక్కిందే. కనుక ఇది మరింతగా జరుగుతుంది. అది పాశ్చాత్య దేశాలలో రిపబ్లికనిజం కంటే పూర్తి భిన్నమైంది. ఈ క్రమంలోనే అది చాలా వైవిధ్యాన్ని సామాజిక సంప్రదాయాలనూ సాంస్కృతిక పౌర లక్షణాలను సంతరించుకుంది. దేన్నయినా స్వీకరించడం సహనం వంటపట్టించుకుంటుంది. సార్వభౌమత్వం, స్వాతంత్ర్యం, సమానత అనే భావాలను సర్వసమ్మిళితం చేసే సుసంపన్న వైవిధ్యాన్ని గుర్తించే క్రమంలోనే భారత దేశంలో రిపబ్లికనిజం వర్ధిల్లింది. ఉమ్మడి పౌరసత్వాన్ని పెంపొందించింది. అయితే మన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వారసత్వంలో భాగం పంచుకునేవారు మాత్రమే ఈ ప్రాథమిక సూత్రాలకు విలువనిస్తారు. ఆ పోరాట వారసత్వంతో ఏ సంబంధం లేని రాజకీయ శక్తులు దాని నుంచి దూరంగా పోవడమే కాదు, తమదైన భావనను బలవంతంగా రుద్దేందుకు కూడా ప్రయత్నం చేస్తారు. అస్తిత్వాలపై వేటు అంతర్జాతీయంగా కుహనా మితవాద శక్తుల పెరుగుదలకు తోడు భారతీయ కార్పొరేట్లు అంతర్జాతీయ నయా ఉదారవాద వ్యవస్థతో చేతులు కలుపుతారు. దేశ సరిహద్దుల్లో అంతర్గతంగా వుండే




శక్తులకు కూడా ఇది చాలా విస్తారమైన అవకాశం కల్పిస్తుందని చెప్పనవసరం లేదు. ఇన్ని సంవత్సరాలుగా కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తున్న ఆరెస్సెస్ ప్రస్తుతం తన శతజయంతిని జరుపుకుంటున్నది. దాని సైద్ధాంతిక సంతకం లాంటి హిందూత్వ వైవిధ్యభరిత వాస్తవం అనేదాంతో స్వతహాగానే రాజీ పడదు. అయితే స్వాతంత్ర్యానికి సమానతకు 'భారత ప్రజలమైన మేము' అనే భావనకు తప్పనిసరి పునాదిగా వుండేది అదే. కనుక గత పదకొండేళ్లలో భారత దేశంలో రిపబ్లికనిజం తీవ్ర దాడికి గురైంది. దేశంలో మతపరమైన మైనార్టీలపై ఈ స్థాయిలో దుర్మార్గమైన దాడులు జరగడం గతంలో ఎప్పుడూ చూడలేదు. గత నెలలో జాతీయ మెడికల్ కమిషన్ జమ్మూలోని శ్రీమాతా వైష్ణోదేవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎక్సలెన్స్‌కు గుర్తింపును రద్దు చేసింది. ఇందుకేవో సాంకేతిక కారణాలు పేర్కొన్నప్పటికీ హిందూత్వ శక్తుల ఒత్తిడికి తలొగ్గడమే అసలు కారణం. ప్రవేశపరీక్ష ద్వారా అందులోవున్న యాభై సీట్లలోనూ 42 సీట్లు కాశ్మీరీ ముస్లింలు తెచ్చుకోవడమే ఇందుకు కారణమైంది. ఇది మునుపెన్నడూ జరగని విషయం. విద్య ప్రత్యేకించి ఉన్నత విద్య కేంద్రీకృతం చేయబడి, వాణిజ్యీకరణ, మతతత్వీకరణ చేయబడుతున్న వందలాది సందర్భాలకు ఇదొక మచ్చుతునక మాత్రమే. ఈ క్రమంలో ప్రత్యేకించి చరిత్ర, సైన్స్ ప్రత్యక్ష దాడికి గురవుతున్నాయి. పరాకాష్టగా 'సర్' రిపబ్లికనిజానికి ప్రతిరూపంగా వుండే ఉమ్మడి పౌరసత్వం అనే భావననే విచ్ఛిన్నం చేయడం కూడా మనం చూస్తున్నాం. ప్రజాస్వామిక, లౌకిక, సమాఖ్యతత్వంతో కూడిన రిపబ్లిక్‌గా భావ ప్రకటనా స్వేచ్ఛను సమిష్టి సమాజంలోని విభిన్న సమూహాలనూ గుర్తించడం జరుగుతుంది. 'భారత ప్రజలమైన మేము' అంటే భాష, సంస్కృతి, గుర్తింపు, ప్రాంతం వంటి అస్తిత్వాలన్నిటిపైనా దాడి జరుగుతున్నది. ఓటు వేసేందుకుగల రాజ్యాంగ హక్కుపై, ఒక వ్యక్తి ఒక ఓటు అనే సూత్రంపై దాడి అన్నది బహుశా ఈ క్రమంలో చివరి వేటు కావచ్చు. ఎన్నికల నిర్వహణ కోసం స్వతంత్రంగా వ్యవహరించవలసిన రాజ్యాంగ సంస్థ భారత ఎన్నికల సంఘం ఆర్ఎస్ఎస్, బిజెపి ఆదేశాల మేరకు వారి వారి అస్తిత్వ నేపథ్యాలను బట్టి ప్రత్యేకంగా మత పరమైన గుర్తింపులను బట్టి ఓటు హక్కు లేకుండా చేయడం జరుగుతున్నది. ఓటరు జాబితాలపై అభ్యంతరాలు తెలిపేందుకు ఉద్దేశించిన ఫారం7 ఉపయోగించి అస్సాంలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్న బిజెపి నాయకులు కన్నంలోనే దొరికిపోయారు. అయినా సరే ఇ.సి గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ వారిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయలేదు. వాస్తవానికి బిజెపి అగ్ర నాయకుడైన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ ముస్లింలను తొక్కిపట్టి వుంచాలని నిస్సంకోచంగా ప్రకటించారు కూడా. అందువల్ల రిపబ్లికనిజానికి ఎదురవుతున్న సవాళ్లు నిజమైనవే.

# బ్యాంక్‌ల ప్రయివేటీకరణకు కుట్ర కార్పొరేట్ల కంటే ప్రజలపైనే పన్నులెక్కువ

-సంక్షేమ పథకాలకు కోత..

-బడా పారిశ్రామికవేత్తలకు లబ్ధి

## కేంద్ర బడ్జెట్‌పై బెఫీ తీవ్ర విమర్శలు

పల్లె వెలుగు ఫిబ్రవరి 3

మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫీ) తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనిని తిరోగమన బడ్జెట్‌గా వర్ణించింది. మధ్యతరగతిపై పన్ను భారం, కార్పొరేట్లకు రాయితీలే ఎక్కువగా ఉన్నాయని వెల్లడించింది. ఫిబ్రవరి 1న ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ 'వికసిత్ భారత్' నినాదంతో సామాన్యులను వంచించేలా ఉందని బెఫీ ధ్వజమెత్తింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసింది. 'బడ్జెట్‌లోని కేటాయింపులు పరిశీలిస్తే మధ్యతరగతి ప్రజల నుండి వసూలు చేసే వ్యక్తిగత ఆదాయపు పన్ను రూ.14.66 లక్షలుగా ఉంగా.. కార్పొరేట్ పన్నులు రూ.12.31 లక్షల కోట్లుగా ఉన్నాయి. వ్యక్తిగత పన్ను ఆదాయం కంటే కార్పొరేట్ పన్నులు తక్కువగా ఉండటం ప్రభుత్వ తిరోగమన విధానాలకు నిదర్శనం. వేతన జీవులపై భారాన్ని మోపుతూ.. కార్పొరేట్లకు మ్యాట్ తగ్గింపు వంటి రాయితీలు ఇవ్వడం గమనార్హం." అని బెఫీ తన ప్రకటనలో పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం.. సాధారణ రైళ్లు అపరిశుభ్రంగా, రద్దీగా మారుతున్నా పట్టించుకోలేదని, సీనియర్ సిటిజన్ల రాయితీలను పునరుద్ధరించకపోవడం దారుణమని పేర్కొంది. రైల్వే రంగంలో సాధారణ ప్రయాణికులను విస్మరించి కేవలం ధనికులకే పరిమితమయ్యే ఖరీదైన హైస్పీడ్ రైల్ కారిడార్లకు ప్రాధాన్యం ఇవ్వడంపై బెఫీ అసహనం వ్యక్తం చేసింది. అదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు, విపక్ష పాలిత రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్‌లను ఈ బడ్జెట్‌లో తీవ్రంగా నిర్లక్ష్యంగా చేశారని విమర్శించింది. కార్పొరేట్‌ల లూటీకి చట్టబద్దత. ప్రభుత్వ రంగ బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లు మెరుగుపడ్డాయని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ బడా కార్పొరేట్ ఎగవేతదారుల నుంచి బకాయిల వసూలుపై బడ్జెట్ మౌనంగా ఉందని బెఫీ విమర్శించింది. బ్యాంక్ దివాలా చట్టం (ఐబిసి) పేరుతో కార్పొరేట్లకు చేస్తోన్న భారీ రుణాల మాఫీ ద్వారా ప్రజల సొమ్మును కార్పొరేట్లు లూటీ చేయడానికి చట్టబద్ధత కల్పిస్తున్నట్లు ఉందని ఆరోపించింది. క్రోనీ క్యాపిటలిజం వల్ల ఏర్పడిన మొండి బకాయిలకు బ్యాంక్ ఉద్యోగులను, ప్రభుత్వ రంగ బ్యాంకులను బాధ్యులను చేయడం సరికాదని పేర్కొంది. బ్యాంకింగేతర విత్త సంస్థలు (ఎన్‌బిఎఫ్‌సి)లు, ఫిన్‌టెక్ కంపెనీలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. దీనివల్ల ప్రయివేటు సంస్థలు లాభదాయకమైన వ్యాపారాలను చేజిక్కించుకుంటున్నాయని, ప్రభుత్వ బ్యాంకులు మాత్రం కేవలం సామాజిక బాధ్యతలు, అధిక రిస్క్ ఉన్న లావాదేవీలకు పరిమితమవుతున్నాయని పేర్కొంది. ప్రభుత్వ ఈ ద్వంద్వ విధానం బ్యాంకుల జాతీయీకరణ లక్ష్యాన్నే దెబ్బతీస్తోందని, బడ్జెట్ ప్రకటనల తర్వాత ప్రభుత్వ బ్యాంకుల షేర్లు పడిపోవడమే దీనికి నిదర్శనమని తెలిపింది. బ్యాంక్‌ల్లో సిబ్బంది కొరతపై మౌనం ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్ ఉందని బెఫీ పేర్కొంది. పిఎస్‌బిలను కేవలం ఆదాయం పిండుకునే వనరులుగా చూస్తూ.. వాటిని ప్రయివేటీకరణ వైపు నడిపించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. బ్యాంకుల్లో సిబ్బంది కొరత, పని ఒత్తిడి వంటి అంశాలపై బడ్జెట్ మౌనంగా ఉందని తెలిపింది. కార్పొరేట్‌ల మొండి బకాయిల వసూలుపై స్పష్టత లేదని పేర్కొంది. బ్యాంకుల నుండి భారీగా డివిడెండ్లు ఆశిస్తూ వాటి ఆర్థిక పునాదులను కేంద్రం బలహీనపరుస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు దెబ్బ..బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు భారీగా కోతలు విధించారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ఆహార సబ్సిడీలలో కోత విధించడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని బెఫీ హెచ్చరించింది. నిరుద్యోగం వంటి కీలక సమస్యలను విస్మరించిన ఈ కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌ను వ్యతిరేకించాలని, ఆర్థిక అసమానతలకు కారణమయ్యే ఇటువంటి విధానాలపై సామాన్య ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని బెఫీ పిలుపునిచ్చింది.

# తెనాలి ఆస్పత్రికి కొత్త పరికరాలు

వైద్య బృందంతో మంత్రులు సత్య కుమార్ యాదవ్, మనోహర్

తెనాలి :పల్లె వెలుగు ఫిబ్రవరి 3

ప్రజారోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, వైద్య ఆరోగ్య శాఖలో సంస్కరణలకు నాంది పలికిందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. జాతీయ అంధత్వ నివారణ దినోత్సవంలో పాల్గొనేందుకు తెనాలి వచ్చిన ఆయన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి తెనాలిలోని జిల్లా వైద్యశాలను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వివిధ విభాగాల్లో అందుతున్న సేవలను వారి ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి నుండి పైస్థాయి వరకు సంస్కరణలు చేపట్టిన ఫలితంగా అవుట్ పేషంట్ 20 శాతం, ఇన్ పేషంట్ 14 శాతం పెరిగిందని అన్నారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అవినీతి కూడా తగ్గింది అన్నారు. ఆయుష్ విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు హాస్పిటల్స్ మంజూరు కాగా తెనాలికి ఒకటి మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 8 టిఫా స్కానర్లు మంజూరవగా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు ఒకటి కేటాయించామని వివరించారు. బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ కూడా వైద్యశాలకు అందిస్తున్నామన్నారు. త్వరలో పిపిపి విధానంలో సిటీస్కానర్ కూడా అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలలో సౌకర్యాలు పూర్తిస్థాయిలో మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ



శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరబ్ గౌర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కె.పద్మావతి, ఎన్‌సిసిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ నాయక్, ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ కె.శ్రీనివాస్, ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, వైద్య బృందం పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా బడ్జెట్

-ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద సిఐటియు ఆందోళనలు

-బడ్జెట్ ప్రతులు దహనం

-12న సమ్మెలో పాల్గొననున్నట్లు నోటీసులు అందజేత

పల్లె వెలుగు ఫిబ్రవరి 3

కంద్ర బడ్జెట్‌లో అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయింపులను గణనీయంగా తగ్గించడాన్ని నిరసిస్తూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విశాఖ, ఉమ్మడి పశ్చిమ, తూర్పుగోదావరి, కర్నూలులో ఐసిడిఎస్, సిడిపిఒ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీలు ఆందోళనలు చేపట్టారు. బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. 12న సార్వత్రిక సమ్మెలో పాల్గొననున్నట్లు అధికారులకు నోటీసులు అందజేశారు. అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా కేంద్రం చర్యలు ఉన్నాయని, అందులో భాగంగా ప్రతి ఏటా బడ్జెట్‌లో కోతలు పెడుతోందని పలువురు నాయకులు విమర్శించారు. విశాఖపట్నంలోని భీమిలి, పెందుర్తి, విశాఖ అర్బన్ ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టారు. అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, యలమంచిలి, నాతవరం, నక్కపల్లి ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించారు. పోలవరం



జిల్లాలోని రాజవొమ్మంగి, రంపచోడవరం, అడ్డతీగల, గంగవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. సిడిపిఒలకు వినతిపత్రాలు అందజేశారు. కాకినాడ జిల్లాలోని పెద్దాపురం, జగ్గంపేట, కోటనందూరు, కాకినాడ రూరల్, కాకినాడ కేంద్రాల్లోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు సిడిపిఒలకు నోటీసులు ఇచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, రామచంద్రపురం, ముమ్మిడివరంలో ధర్నా చేశారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి, నల్లజర్ల, చాగల్లులో ఆందోళన నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని తాడిమర్రి, పెనుకొండ, ముదిగుబ్బ, బుక్కపట్నం రాయదుర్గం తదితర ప్రాంతాల్లో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పలు అర్బన్ పిహెచ్‌సిలలో మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు వెంకటేశ్వర సెంటర్లో బడ్జెట్ పత్రాలు దహనం చేశారు. పెంటపాడులో ప్రజా సంఘాల కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఆచంటలోని సిఐటియు కార్యాలయం నుంచి కచేరీ సెంటర్ వరకూ నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఏలూరు జిల్లా నూజివీడు టౌన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద, పెదపాడులో సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. జంగారెడ్డిగూడెం, భీమడోలు, కైకలూరులో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. నంద్యాల జిల్లాలోని గడివేముల, పాణ్యం, బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. సిడిపిఒలకు వినతిపత్రాలు అందజేశారు. కాకినాడ జిల్లాలోని పెద్దాపురం, జగ్గంపేట, కోటనందూరు, కాకినాడ రూరల్, కాకినాడ కేంద్రాల్లోని ఐసిడిఎస్ ప్రాజెక్టునందికొట్కూరు, జూపాడుబంగ్లా, ఆత్మకూరు, కొత్తపల్లి, బండి ఆత్మకూరు తదితర మండల కేంద్రాల్లో సమ్మె నోటీసులు పిహెచ్‌సి వైద్యాధికారులకు అందజేశారు. కర్నూలు జిల్లా ఆలూరు మండలం కమ్మరచేడు, మొలగవల్లి పిహెచ్‌సిలో ఆశా కార్యకర్తలతో కలిసి సమ్మె నోటీస్ ఇచ్చారు.

# ఆలోచనాత్మక బోధనే తక్షణ కర్తవ్యం



పల్లె వెలుగు ఫిబ్రవరి 3

కృత్రిమ మేధస్సుతో ప్రపంచం పరుగులు పెడుతున్న వేళ.. విద్యావ్యవస్థలో తక్షణ మార్పులు అత్యవసరమని ఇటీవల మైక్రోబయల్ బయోటెక్నాలజీలో ప్రచురించిన పత్రం పేర్కొంటోంది. కంఠస్థం చేయడం నుండి స్వతంత్ర, విశ్లేషణాత్మక ఆలోచనవైపు వ్యవస్థ మారాలని అది స్పష్టం చేసింది. 'ఇప్పుడు మానవాళికి వైరస్‌లు కనిపించని ముప్పు కాదు. అంతకంటే వేగంగా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారమే పెద్ద ప్రమాదంగా వాటిల్లింద'ని శాస్త్రవేత్తలు ఆ పత్రంలో పేర్కొన్నారు. అయితే అసలు 'విద్యావ్యవస్థకి, మైక్రోబయాలజీ శాస్త్రవేత్తలకి సంబంధం ఏమిటి?' అనే ప్రశ్న ప్రతి ఒక్కరికీ వస్తుంది. ప్రస్తుత ఇంటర్నెట్ యుగంలో సోషల్ మీడియా వార్తల నుండి 'ఎఐ' జనరేటెడ్ కంటెంట్ వరకు ప్రతి ఒక్కటీ అధికంగా నకిలీ వార్తలని వ్యాపింపజేస్తున్నాయి. ఈ పరిణామం చాపకింద నీరులా సమాజాన్ని స్పష్టంగా ఆలోచించే, తెలివైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. "ఫ్లూ'కి అడ్డుకట్ట వేయాలంటే చేతులు శుభ్రం చేసుకోవాలి. ఈ ప్రాథమిక మార్పే ఇప్పుడు విద్యావ్యవస్థలో అవసరం' అని ప్రపంచ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 'ఆ మార్పు ప్రాథమిక లక్షణం పిల్లలకి విమర్శనాత్మక ఆలోచనలని నేర్పడం. పిల్లల ప్రాథమిక దశ నుండే ఇది అమలుచేస్తే, క్రమేణా పిల్లల్లో 'మానసిక పరిశుభ్రత' అలవడుతుంద'ని వారు సూచిస్తున్నారు. విద్యా సంస్కరణలు కావాలి : శాస్త్రవేత్తల పిలుపు. సూక్ష్మ జీవశాస్త్రవేత్తలతో సహా అంతర్జాతీయ విద్యావేత్తల బృందం 'పీర్-రివ్యూడ్ జర్నల్' మైక్రోబయల్ బయోటెక్నాలజీలో ప్రచురించిన ఆ సంపాదకీయం ప్రకారం.. 'లోతైన, విమర్శనాత్మక, వ్యవస్థ-ఆధారిత ఆలోచనను పెంపొందించు కోవడం ఇకపై ఐచ్ఛికం కాదు. వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం, ఆరోగ్య సంక్షోభాలు వంటి ప్రపంచ సవాళ్లని ఎదుర్కొంటున్న ఈ కాలంలో ఇది అవసరం. విద్యాబోధన, సమాచారాన్ని బదిలీ చేయడానికి మాత్రమే కాకుండా తార్కికం, ఉత్సుకత, చురుకైన పాత్ర పెంపొందించేదిగా ఉండాలి. తరగతి గదిలో ఈ ప్రక్రియ వీలైనంత వేగంగా ప్రారంభం కావాలి. సాంకేతికత ఆలోచనా సామర్థ్యాన్ని మొద్దుబారుస్తోంది. 'ఎఐ ఆధారిత, సోషల్‌మీడియా తప్పుడు సమాచారాలు సరిగ్గా ఆలోచించే, హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని మొద్దు బారిస్తోంది' అని ఆస్ట్రేలియాలోని ఫ్లిండర్స్ విశ్వవిద్యాలయ మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ జేక్ రాబిన్సన్ ఆ పత్రంలో పేర్కొన్నారు. 'డిజిటల్ తప్పుడు సమాచార ప్రవాహాలు ప్రజారోగ్యానికి హాని కలిగిస్తాయ'ని కూడా ఆయన హెచ్చరిస్తు న్నారు. రాబిన్సన్ అభిప్రాయం ప్రకారం ఆ పరిణామా లు ఇప్పటికే కనిపిస్తున్నాయి. పెరుగుతున్న అసత్య ప్రచారాలు, పేలవమైన వివేచన, వ్యాక్సిన్ల నుండి వాతావరణ మార్పు వరకు పలు అంశాలపై శాస్త్రీయ ఆధారాలని తిరస్కరించడం బాగా పెరిగింది. విమర్శనాత్మక ఆలోచనల గురించి రాబిన్సన్ ఇలా వివరించారు. 'ఎందుకు' అని అడగడం దీని ప్రాథమిక లక్షణం. అంటే సాక్ష్యాలతో కూడిన వివరణలని డిమాండ్ చేసే అభ్యసనం ఇప్పుడు విద్యావ్యవస్థలో కావాలి. ఈ అభ్యసనం తప్పుడు ప్రచారాలు, అసత్య కథనాలు, సోషల్ మీడియా ఒత్తిళ్లకి వ్యతిరేకంగా ఒక కవచంలా ఉంటుందని ఆయన అభివర్ణించారు. మైక్రోబయోలజిస్టులు ఈ విషయంలో ఎందుకు ముందున్నారంటే, విద్యావ్యవస్థలో సూక్ష్మజీవశాస్త్ర నిపుణుల చొరవ వింతగా అనిపించవచ్చు. అయితే కనిపించే సంఘటనలు, గుర్తుంచుకున్న సమాచారంపై దృష్టి సారించే అధ్యయనాల మాదిరి కాకుండా ఈ శాస్త్రం భిన్నమైంది. సూక్ష్మ జీవులు, వైరస్‌లు, ప్రత్యక్షంగా గమనించలేనివి, దూరదృష్టి గల పరిణామాలని కలిగి ఉన్న పర్యావరణ పరస్పర చర్యలపై తర్కించ డాన్ని ఇది విద్యార్థులకి నేర్పుతుంది. అంటే కనిపించని వైరస్‌లు వ్యాధిని ఎలా వ్యాప్తి చేయగలవో.. అలాగే అల్గోరిథమ్‌లు, ఆన్‌లైన్ అసత్య ప్రకటనల వ్యాప్తి, కనిపించని శక్తులుగా మారి ఆలోచనలని, ప్రవర్తనలని రూపొందిస్తాయని పిల్లలు అర్థం చేసుకోవచ్చు. ఈ పద్ధతిని సూక్ష్మ జీవుల నుండి అల్గోరిథంల వరకు 'ఇంటర్నేషనల్ మైక్రోబయాలజీ లిటరసీ ఇనిషియే టివ్' రూపొందించిన విద్యావేదిక మైక్రోచాట్స్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఈ విధానంలో ఆహార క్షీణత, పరిశుభ్రత, కిణ్వప్రక్రియ, వ్యాధి ప్రసారం వంటి రోజువారీ భావనలని బోధిస్తారు. 'ఈ అనుభవాలని విద్యార్థులు తార్కికతకి అనుసంధానించడం వల్ల వారిలో విమర్శానాత్మక ఆలోచనలు పెరుగుతాయి. ఈ ప్రభావం వాళ్లని అంత తేలికగా అసత్యాల వైపు ఆలోచించనీయదు. ఈ డిజిటల్ యుగంలో ఇది కీలకమైన నైపుణ్యంగా ఉండాలి' అని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. భారతదేశంలో ఇది అవసరం. భారతదేశం వంటి ప్రపంచ దక్షిణ దేశాల్లో ఈ మార్పు అత్యంత ముఖ్యమైనదని శాస్త్రవేత్తలు గట్టిగా చెబుతున్నారు. 'ఇక్కడ సైన్స్ విద్య తరచూ భావనాత్మక అవగాహన కంటే కంఠస్థం చేయ డానికే ప్రాధాన్యత ఇస్తుంది. తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న ఈ కాలంలో తార్కిక జ్ఞానంతో, విమర్శానాత్మక ఆలోచనలతో శిక్షణ పొందిన పిల్లలు అంత త్వరగా ప్రలోభాలకి గురికారు'. చిన్న వయసులో ఈ శిక్షణ సాధ్యమేనా! పాఠ్యపుస్తకాలని తిరిగి రాయడానికి బదులుగా 'ఏం ఆలోచిచాలి?' 'ఎలా ఆలోచించాలి?' అనే దాని వైపు దృష్టి మరల్చడమే దీనికి పరిష్కారం అని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వయసుకి తగిన అభ్యాస అనుభవాలు, పిల్లలు అడిగే ప్రశ్నలకి వివరాణాత్మక సమాధానాలు, అలవాట్లు వంటి వాటి ద్వారా ఈ ఆలోచనలని పెంపొందించు కోవచ్చని వారు నమ్ముతున్నారు. విమర్శానాత్మక ఆలోచన ప్రజారోగ్యం. ఈ విధానం విద్యార్థులని బూటకపు వార్తల నుండి రక్షించగలదా? సోషల్ మీడియా ఒత్తిడిని ఎదుర్కొనగలదా? 'కఠిన' శాస్త్రాల వైపు మళ్లించ గలదా? అని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశ్చర్యపోవచ్చు. అయితే ఈ ప్రశ్నలకి శాస్త్రవేత్తలు 'అవును' అని సమాధానం చెబుతున్నారు. ప్రశ్నించడానికి, విమర్శానాత్మకంగా విశ్లేషించడానికి, ఊహించుకోవడానికి, సానుభూతి చూపడానికి వీలు కల్పించే సామర్థ్యాలని పిల్లల్లో అభివృద్ధి చేయాలి. ఇప్పుడు విద్యాపరమైన లగ్జరీ కంటే ప్రజారోగ్య అత్యవసరానికి ఈ 'విమర్శానాత్మక ఆలోచన' కీలకం అని శాస్త్రవేత్తలు నొక్కి చెబు తున్నారు. కల్పిత కథనాల ఈ యుగంలో ఈ ఆలోచనను పరిశుభ్రతతో సమానంగా చూడాలి. ఇది మానసిక, సామాజిక, పౌర ఆరోగ్యానికి అవసరమైన ప్రాథమిక రక్షణ చర్య' అని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.

## సంపాదకీయం

# డాలర్ ఆధిపత్యానికి చెక్




అమెరికా కరెన్సీకి పోటీగా చైనా అడుగులు. 'కియుషి'లో జిన్‌పింగ్ కీలక వ్యాసం బీజింగ్: ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్న అమెరికా డాలర్ కోటను బద్దలుకొట్టడానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సరికొత్త వ్యూహరచన చేస్తున్నారు. చైనా కరెన్సీ అయిన 'యువాన్'ను అంతర్జాతీయ స్థాయిలో అత్యంత 'బలమైన కరెన్సీ'గా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే కాకుండా, యువాన్‌ను 'గ్లోబల్ రిజర్వ్ కరెన్సీ'గా మార్చడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శనివారం కమ్యూనిస్ట్ పార్టీ అధికారిక పత్రిక 'కియుషి'లో ప్రచురితమైన ఒక వ్యాసంలో జిన్‌పింగ్ ఈ విషయాలను వెల్లడించారు. ఆ వ్యాసంలో జిన్‌పింగ్ అమెరికా డాలర్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. కానీ ఉద్దేశం మాత్రం స్పష్టంగా అర్థమవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యం, పెట్టుబడులు, విదేశీ మారక ద్రవ్య మార్కెట్లలో యువాన్ వాడకాన్ని భారీగా పెంచాలని ఆయన సూచించారు. చైనాను ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా మార్చడానికి 'బలమైన కరెన్సీ' అత్యవసరమని తేల్చిచెప్పారు. పెద్దదే, కానీ బలం చాలదు. ప్రస్తుత చైనా ఆర్థిక పరిస్థితిపై జిన్‌పింగ్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. "ప్రపంచంలో బ్యాంకింగ్ ఆస్తులు, విదేశీ మారక నిల్వలు, క్యాపిటల్ మార్కెట్ పరిమాణంలో చైనా అగ్రగామిగా ఉంది. మనది చాలా పెద్ద దేశం. కానీ ఆర్థికంగా ఇంకా 'బలమైన' దేశంగా మారాలి. చైనాను నిజమైన ఫైనాన్షియల్ పవర్ హౌస్‌గా మార్చడం అనేది ఒక దీర్ఘకాలిక ప్రక్రియ" అని ఆయన పేర్కొన్నారు. అయితే అమెరికా ఆంక్షల నుంచి తప్పించుకోవడానికి చైనా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేస్తోంది. అంతర్జాతీయ బ్యాంకింగ్ లావాదేవీల నెట్‌వర్క్ 'స్విఫ్ట్' అమెరికా గుప్పెట్లో ఉంది. దీనికి పోటీగా చైనా, రష్యాలు కలిసి 'సిప్స్' (సీఐపీఎస్- క్రాస్-బోర్డర్ ఇంటర్బ్యాంక్ పేమెంట్ సిస్టం)ను ప్రోత్సహిస్తున్నాయి. రష్యా నుంచి ఆయిల్, గ్యాస్ కొనుగోలులో చైనా ఇప్పుడు యువాన్‌నే వాడుతోంది. గత ఏడాది చైనా తన మొత్తం 6.2 ట్రిలియన్ డాలర్ల విదేశీ వాణిజ్యంలో, దాదాపు మూడో వంతు వాణిజ్యాన్ని సొంత కరెన్సీలోనే జరిపింది. ఇప్పటికే 50 దేశాలతో ఒప్పందాలు. చైనా తన కరెన్సీని ప్రపంచవ్యాప్తం చేయడానికి వేగంగా పావులు కదుపుతోంది. స్థానిక కరెన్సీలలో వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి ఇప్పటికే 50 దేశాలతో చైనా 'కరెన్సీ స్వాప్' ఒప్పందాలు కుదుర్చుకుంది. యువాన్ విలువను పెంచేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, అంతర్జాతీయ విశ్లేషకుల ప్రకారం, యువాన్ విలువ ఇంకా డాలర్‌తో పోలిస్తే 25 శాతం తక్కువగానే ట్రేడ్ అవుతోంది. అయితే చైనా సెంట్రల్ బ్యాంక్ 'యువాన్' విలువ సాపేక్షంగా స్థిరంగా ఉండాలని కోరుకుంటోంని, తన కరెన్సీ విలువ వేగంగా పెరగడం పట్ల చాలా అప్రమత్తంగా ఉందని పరిశీలకులు చెబుతున్నారు. ట్రంప్ వార్నింగ్ బీజింగ్, మాస్కోలు ఇప్పుడు 'బ్రిక్స్' వేదికగా డాలర్‌కు చెక్ పెట్టాలని చూస్తున్నాయి. 10 దేశాల కూటమిగా మారిన బ్రిక్స్, ఉమ్మడి కరెన్సీని లేదా 'బ్రిక్స్ పే' సిస్టమ్‌ను తీసుకురావాలని యోచిస్తోంది. ఈ ఏడాది భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సులో దీనిపై చర్చ జరిగే అవకాశం ఉంది. అయితే, డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తే బ్రిక్స్ దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. అయితే ఈ బెదిరింపులకు చైనా లంగడం లేదు. పాశ్చాత్య దేశాల ఆర్థిక నమూనాకు భిన్నంగా చైనా నమూనా ఉంటుందని జిన్‌పింగ్ తెలిపారు. "దేశం ఆర్థికంగా బలంగా ఉండాలంటే, బలమైన సెంట్రల్ బ్యాంక్ ఉండాలి. భారత్‌తో అన్ని సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలని రష్యా భావిస్తోందని పెస్కోవ్ తెలిపారు. జిన్‌పింగ్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. "ప్రపంచంలో బ్యాంకింగ్ ఆస్తులు, విదేశీ మారక నిల్వలు, క్యాపిటల్ మార్కెట్ పరిమాణంలో చైనా అగ్రగామిగా ఉంది. మనది చాలా పెద్ద దేశం. కానీ ఆర్థికంగా ఇంకా 'బలమైన' దేశంగా మారాలి. భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిందని, దీని ప్రకారం రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన ఒక రోజు తరువాత పెస్కోవ్ ఈ విషయాన్ని తెలిపారు. అయితే రష్యాకు ఎలాంటి సమాచారం లేకపోయినా, ఆ దేశం నుంచి భారత్ చేస్తున్న చమురు కొనుగోళ్లు గణనీయంగా తగ్గినట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. రియల్ టైమ్ అనలిటిక్స్ కంపెనీ కప్లెర్ సమాచారం ప్రకారం ఈ ఏడాది జనవరిలో రష్యా నుంచి భారత్ చేసిన ఆయిల్ కొనుగోళ్లు ఒక మిలియన్ బ్యారెళ్లకు పడిపోయాయి. అంతకు ముందు నెలలో ఇది రెండు మిలియన్ బ్యారెళ్లుకు పైగా ఉండేది. మరోవైపు కప్లెర్ సంస్థ సమాచారం ప్రకారం రష్యాకు బదులుగా ఇరాక్ నుంచి భారత్ చమురు కొనుగోళ్ళు పెరిగాయి.విదేశీ మారక ద్రవ్య మార్కెట్లలో యువాన్ వాడకాన్ని భారీగా పెంచాలని ఆయన సూచించారు. చైనాను ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా మార్చడానికి 'బలమైన కరెన్సీ' అత్యవసరమని తేల్చిచెప్పారు. పెద్దదే, కానీ బలం చాలదు. ప్రస్తుత చైనా ఆర్థిక పరిస్థితిపై జిన్‌పింగ్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. అలాగే, సౌదీ అరేబియా నుంచి కూడా కొనుగోళ్లుపెరిగినట్లు కప్లెర్ తెలిపింది. భారత్ తనకు అవసరమయ్యే ముడి చమురులో 88 శాతాన్ని విదేశాల నుంచే కొనుగోలు చేస్తుంది. పటిష్టమైన ఆర్థిక సంస్థలు, అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఆర్థిక కేంద్రాలు ఉండాలి. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండాలి. అప్పుడే మనం ప్రపంచ ప్రమాణాలను అందుకోగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

# ఆత్మవిశ్వాసమే ఆలంబనగా జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో అనేక పతకాలను కైవసం

పల్లె వెలుగు ఫిబ్రవరి 3

ఆమెకు చిన్నప్పటి నుంచి ఆటలంటే ఎంతో ఇష్టం. అందులోనూ రన్నింగ్, జాగింగ్, షటిల్, బ్యాడ్మింటెన్, ఖోఖో వంటి ఆటలను అవలీలగా ఆడేస్తుంటారు. జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో అనేక పతకాలను కైవసం చేసుకున్నారు. ఓ వైపు చదువు, మరోవైపు క్రీడల్లోనూ రాణిస్తూ రెండు వైపులా రాటుదేలారు. చిన్నప్పటి నుంచే ఆమెకు పర్వతప్రాంతాల్లో పర్యటించటం ఎంతో ఇష్టం. అధిరోహించిన వారి వివరాలు తెలుసుకుంటూ ఉండేవారు. తను కూడా వారి మాదిరిగానే తయారుకావాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే మనదేశంలోని అనేక పర్వతాలను అధిరోహిం చారు. తాజాగా దక్షిణ అమెరికాలోని అత్యంత ఎత్తయిన పర్వతం మౌంట్ ఏకాంకాగ్వా (6962 మీటర్లను) ఆమె అధిరోహించి రికార్డు నెలకొల్పారు. ఆమె రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణి. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన ఎస్.భరణి సివిల్ సర్వీసెస్ ద్వారా ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్)కు ఎంపికయ్యారు. పోస్టింగ్ రీత్యా ఆంధ్రప్రదేశ్‌కు ఐఎఫ్ఎస్ అధికారిణి హోదాలో శాప్ ఎండిగానూ, వైస్‌చైర్మన్‌గానూ, ఎపి యూత్ సర్వీసెస్ కమిషనర్, ఎపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లారుమెంట్ ప్రమోషన్ (స్టెప్) ఎండిగా కూడా ఆమె బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మౌంట్ ఏకాంకాగ్వా శిఖరాన్ని అధిరోహించిన అధికారిణిగా ఆమె నిలిచారు. 2026, జనవరి 8న దక్షిణ అమెరికా అర్జెంటైనాలో ఉన్న మౌంట్ ఏకాంకాగ్వా పర్వత శిఖరాన్ని అధిరోహించటానికి ఆమె బయలుదేరి వెళ్లారు. 19 రోజుల్లో ఈ శిఖరాన్ని అధిరోహించాలనే లక్ష్యాన్ని పెట్టుకోగా ఈనెల 20నే అంటే లక్ష్యానికి ఆరురోజులకు ముందుగానే ఆమె పర్వతారోహణ పూర్తిచేసేశారు. తీవ్రమైన మంచు, మంచుగడ్డలు విరిగిపడతాయనే హెచ్చరికల నడుమ, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని ఆమె లక్ష్యాన్ని సాధించేందుకు ముందుకు సాగారు. ఈ ప్రయాణంలో కొన్నిసార్లు పడటం, కొన్ని దెబ్బలు తగలటం, నొప్పులతో ఇబ్బందులు పడిన ఉదంతాలు అనేకం ఉన్నాయి. తన ముందున్న లక్ష్యాన్ని సాధించాలనే తపన ముందు అవేమీ అడ్డంకి కాలేదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగారు. అథ్లెటిక్‌గా తనకున్న ప్రావీణ్యం కూడా ఈ శిఖర అధిరోహరణకు దోహదపడింది. ఆటల పోటీల్లో చురుగ్గా. పాఠశాలస్థాయిలోనే ఆమె ఆటలంటే ఎంతో ఇష్టం. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రాక్టీస్ చేసేవారు. పరుగుపందెం పోటీలన్నింటిలోనూ పాల్గొని తన సత్తా చాటేవారు. మిగతా ఆటల్లోనూ చురుగ్గా పాల్గొనే వారు. లాంగ్‌జంప్, హైజంప్, స్విమ్మింగ్, సైక్లింగ్, రేస్ వాకింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పలు బహుమతులను అందు కున్నారు. అథ్లెటిక్స్‌లో జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పలు పతకాలను సైతం కైవసం చేసుకున్నారు. ప్రాథమిక విద్యాభ్యాస మంతా కోయంబత్తూరులోనే సాగింది. పోస్టు గ్రాడ్యుయేషన్ తర్వాత ఆమె సివిల్స్ రాసి అందులో ర్యాంకు సాధించి ఉన్నత హోదాలో నిలిచారు. ఆత్మవిశ్వాసమే ఆయుధంగా..'ఓడిపోతామనే భయంతో ప్రయత్నించక పోవటం కంటే..ప్రయత్నించి ఓడిపోవడమే మేలు' అన్న స్వామి వివేకానంద స్ఫూర్తిని ఆమె తీసు కున్నారు. 'అడుగేయాలి.. ముళ్లమార్గాన్ని అన్వేషిం చాలి.. అలుపొస్తున్నా కలలే కన్నా. అనుకున్నది అధిరోహించాలి' అంటూ చంద్రబోస్ రాసిన పాటే ప్రేరణగా ఆమె ముందుకు సాగుతున్నారు. పర్వతారోహణ లక్ష్యాన్ని ఎంచుకున్నప్పుడు భరణి మొదట్లో భయపడ్డారు. నేను ఇది 'సాధించగలనా?' అని కొద్దిగా సంకోచించారు. ఆతర్వాత ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుని ఆమె లక్ష్యసాధన కోసం అహరహం కష్టపడ్డారు. తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు కూడా తను ఎంచుకున్న లక్ష్యానికి అడ్డు చెప్పలేదు. ఉదయం,



సాయంత్రం నడకకు వెళ్లేవారు. సాహస కృత్యాలు చేయటం కూడా చిన్నప్పటి నుంచే ఆమెకు అలవాటు. కోవిడ్ సమయంలో ఖాళీ సమయాల్లో ఏదో ఒకటి సాధిం చాలనే కుతూహలంతో పర్వతారోహణపై ఆసక్తి పెంచుకున్నారు. కోయంబత్తూరు పరిసర ప్రాంతాల్లోని కొండలను కొన్ని సార్లు ఎక్కారు. ఆ తర్వాత హిమాలయాల్లోని కొండలను తిలకించి ఎక్కేశారు. ఆ తర్వాత కొండంత ఆత్మవిశ్వాసాన్ని ప్రోగుచేసుకుని ప్రపంచంలోనే ఎత్తయిన పర్వత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాన్ని రూపొం దించుకున్నారు. మైనస్ 18 నుంచి 20 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకుంటూ లోయలాంటి ప్రదేశాల్లో పడిపోకుండా అత్యంత జాగ్రత్తగా అడుగులు వేయటాన్ని ప్రాక్టీస్ చేశారు. పర్వత శిఖరాలకు వెళ్లి అక్కడి చలి పరిస్థితులను తట్టుకునేలా కొన్ని రోజుల పాటు శిఖరారోహణ క్రమంలో ప్రాక్టీస్ చేశారు. అధిరోహించటానికి వెళ్లిన సందర్భాల్లో తట్టుకోలేక కన్నీళ్లు పెట్టుకున్న సందర్భములు అనేకం ఉన్నాయి. అర్జంటైనాలో 12 రోజులపాటు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ట్రెక్కింగ్ కూడా కొనసాగింది. సమ్మిట్ పుష్‌కు బయలు దేరి ఆ తర్వాత శిఖరాన్ని చేరుకున్నారు. పర్వతాలను అధిరోహించటమే లక్ష్యంగా.. ముందుగా ప్రపంచంలోని ఎత్తయిన కొండల గురించి తెలుసుకుని ఆ తర్వాత వాటిని అధిరోహిం చేందుకు ఉన్న అవకాశాలు, ఇబ్బందులు, అక్కడి వాతావరణ పరిస్థితులు వంటి వాటిని తెలుసు కున్నారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్‌లోని హిమాలయ మౌంటేనీరింగ్ ఇనిస్టిట్యూట్‌లో 30 రోజులపాటు పర్వతారోహణపై శిక్షణ పొందారు. 2022లో జమ్మూకాశ్మీర్‌లోని లడ్డాఖ్‌లో పర్వతారోణను కొద్దిరోజులపాటు చేశారు. ఆ తర్వాత 2024లో ఆఫ్రికా ఖండంలో ఎత్తైన కిలిమంజారో పర్వతం ఎక్కి అక్కడ భారత జాతీయ జెండాను ఎగరేశారు. మిగతా ఐదు పర్వతాల అధిరోహణ చేసి చరిత్రలో నిలిచిపోవాలనేది ఆమె తాపత్రయం. ధైర్యసాహసాలతో.. ఆమె పర్వతారోహణలో సాధించిన విజయాలు నిజంగా అసాధారణమైనవి. 2022లో లడఖ్ ప్రాంతంలోని 20 వేల అడుగులున్న రెండు ఎత్తైన శిఖరాలను అధిరోహించడమే కాకుండా, అరుణాచల్ ప్రదేశ్‌లోని మౌంట్‌గోరిచెన్ (21,286 అడుగులు) శిఖరాన్ని కూడా విజయవంతంగా ఎక్కారు. 2024లో రష్యాలోని మౌంట్ ఎల్బ్రస్ (18,350 అడుగులు) శిఖరాన్ని జయించడంతో పాటు, లడఖ్‌లోని ఉట్ కాంగ్రి, కాంగ్ యాట్సే శిఖరాలను కూడా అధిరోహించి తన సాహసిక ప్రతిభను మరోసారి చాటుకున్నారు. మొత్తంగా ఆమె కాంగ్ యాట్సే, రెనాక్, కిలిమంజారో, ఎల్బ్రస్, మౌంట్ ఏకాంకాగ్వా పర్వతాలను అధిరోహించిన మహిళగా గణతికి ఎక్కారు.

# మోహన్‌బాబు యూనివర్సిటీలో అక్రమాలు అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

-నిరసనలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ, వివిధ సంఘాల నాయకులు

తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబియు) అక్రమాలపై ప్రశ్నించిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకుల్ని కిడ్నాప్ చేయటాన్ని నిరసిస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక లాడ్జి సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్‌బాబు చిత్రపటాన్ని దహనం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.సమీర్ మాట్లాడుతూ యూనివర్సిటీలో అధిక ఫీజులు తగ్గించాలని, చెల్లించిన అధిక ఫీజులు తిరిగి విద్యార్థులకు ఇవ్వాలని శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్‌లపై సినీ నటుడు మోహన్‌బాబు తన బౌన్సర్లతో దాడి చేయించి, వారిద్దర్నీ కిడ్నాప్ చేయించారన్నారు. అక్రమాలను ప్రశ్నించినందుకు దాడికి పాల్పడటమే కాకుండా కిడ్నాప్ చేయించటం అత్యంత హేయమన్నారు. ప్రభుత్వం ఒక వైపు ప్రైవేటు యూనివర్సిటీలలో ఫీజులు, సౌకర్యాల విషయంలో నియంత్రణ చేయలేకపోతోందని, మరోవైపు తప్పులను ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై దాడులకు పాల్పడినా, కిడ్నాప్ చేసినా కనీసం స్పందించట్లేదని విమర్శించారు. ప్రైవేటు యూనివర్సిటీలు అధిక ఫీజులతో విద్యార్థులను పీల్చిపిప్పి చేస్తున్నాయని, యాజమాన్యాల పట్ల ప్రభుత్వం మెతకవైఖరి అవలంభిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఎంబియులో విద్యార్థుల నుండి దాదాపు రూ.27 కోట్లు అదనపు ఫీజు వసూలు చేశారని, దానికి తక్షణమే విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని, అక్రమాలకు పాల్పడుతున్న వర్సిటీ




గుర్తింపు రద్దు చేయాలని, నాయకుల్ని కిడ్నాప్ చేయించిన మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్‌కు గురైన నాయకుల్ని విడిపించి, వారికి రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళణ ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణకాంత్, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ.చిస్టీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, ఐద్వా నగర కార్యదర్శి కళ్యాణి, కె.అనురాధ పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.యశ్వంత్ అధ్యక్షత వహించగా, నగర కార్యదర్శి బి.సౌమ్య, అధ్యక్షులు కిరణ్, నాయకులు అభి, ఉన్నతి, స్వేచ్ఛ, సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు, ఖాసింషహీద్ పాల్గొన్నారు.

# హెలికాప్టర్ల తయారీ రంగంలోకి అదానీ గ్రూప్

పల్లె వెలుగు ఫిబ్రవరి 3

గౌతం అదానికి చెందిన అదానీ గ్రూప్ రక్షణ రంగ హెలికాప్టర్ల తయారీలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం ఇటలీకి చెందిన ప్రముఖ సంస్థ లియోనార్డోతో అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ఒప్పందం కుదుర్చుకుంది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా భారత సైన్యం, వైమానిక దళ అవసరాల కోసం ఎడబ్ల్యు169ఎం, ఎడబ్ల్యు109 ట్రెక్కర్ మోడల్ హెలికాప్టర్లను దేశీయంగానే తయారు చేయనున్నట్లు తెలిపింది. వచ్చే పదేళ్లలో భారత్‌కు వెయ్యికి పైగా హెలికాప్టర్ల అవసరం ఉంటుందని అంచనా వేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా తయారీతో పాటు మెయింటెనెన్స్, పైలట్ల శిక్షణ వంటి సేవలను కూడా అందించనున్నట్లు పేర్కొంది.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com